## నియోజకవర్గంను ఆరోగ్య పథంలో నడిపించటమే లక్ష్యం

- 2కే రన్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ - పెద్ద ఎత్తున హాజరైన బిఆర్ఎస్ శ్రేణులు




2లో...




# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 13, మార్చి 2023 | 16 పేజీలు




# పోడుపై పొసగకేనా..?

నాడు అందలం .. నేడు అవమానం

11లో...





ములుగు జిల్లా డీఎఫ్‌వో అదనపు బాధ్యతలు స్వీకరించిన భూపాలపల్లి జిల్లా డీఎఫ్‌వో

**ములుగు జిల్లా, ప్రభాతవార్త, మార్చి 12 :** ములుగు జిల్లా డిఎఫ్‌వోగా ఐఎఫ్ఎస్ అధికారి కిష్టగౌడ్ 2022 సెప్టెంబర్ 28న విధుల్లో చేరారు. విధుల్లో చేరిన నాటి నుండి రోజురోజుకు కనుమరుగవుతున్న అటవీ సంపద పరిరక్షణకు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. రోజురోజుకు తరిగి పోతున్న అటవీ భూమిని సంరక్షించేందుకు ప్రయత్నాలు చేసిన అటవీ అధికారి కిష్టగౌడ్‌ను అకస్మాత్తుగా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై అటవీ శాఖలో చర్చనీయాంశంగా మారింది.



2 లో..

# సర్పంచ్ నవ్యని నేనెప్పుడూ చూడలేదు

- నవ్య భర్త ప్రవీణ్‌పై అభిమానంతోనే టిక్కెట్ ఇచ్చా
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య
- గ్రామాభివృద్ధికి రూ.25లక్షలు ప్రకటించి వివాదానికి చెక్ పెట్టిన ఎమ్మెల్యే రాజయ్య
- నేను మాట్లాడుతున్న ప్రతి మాట నిజం
- రాజయ్య సమక్షంలోనే ఆరోపించిన సర్పంచ్ నవ్య

వరంగల్‌క్రైం, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నవ్య భర్త ప్రవీణ్ ఆహ్వానం మేరకు ఆదివారం జానకీపురం వచ్చినట్లు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలిపారు. జరిగిన పరిణామాలకు చింతిస్తున్నానని ఆయన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ప్రవీణ్ మీద అభిమానంతోనే ఆయన భార్యకు టిక్కెట్ ఇచ్చానని రాజయ్య తెలిపారు. మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని రాజయ్య అన్నారు.

## బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



2లో...



# త్రాగునీటి కష్టాలు

- త్రాగునీరు లేక కన్నీళ్లు పెడుతున్న గిరిజన తండాలు
- మిషన్ భగీరధకు కోట్లు ఖర్చుచేసినా ఫలితంలేకపాయె
- అధికారుల నిర్లక్ష్యమా.. ప్రజాప్రతినిధుల అలసత్వమా
- గిరిజన ప్రజలకు శాపంగా మారిన త్రాగునీటి ఎద్దడి

2లో...

**మహబూబాబాద్‌రూరల్, మార్చి12, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో లక్షల రూపాయలు ఖర్చుచేసి మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మించారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చినప్పటికీ ఇంకా కొన్ని ప్రాంతాలకు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.



# త్రాగునీటి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పుడు అసలే వేసవికాలం ఇలాంటి సమయంలో ప్రజలకు సకాలంలో త్రాగునీరు అందించకుంటే వారి కష్టాలు చెప్పనక్కరలేదు. ఇప్పటికీ కొన్ని తండాలల్లో, గ్రామాలల్లో కూడా మైళ్లదూరం వెళ్లి వ్యవసాయ బావుల నుండి త్రాగునీరు తెచ్చుకునే దుస్థితి నెలకొంది. అధికారులు మాత్రం హడావిడి చేస్తూ పనులు పూర్తిచేసి చేతులు దులుపుకుంటున్నారు. మిషన్‌భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరుతుందా లేదా చూడాల్సిన బాధ్యత అధికారులకు లేకపాయె. మరో పక్క గత ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామంతోపాటు తండాలకు ప్రత్యేక బావులను తీసి వాటి ద్వారా గ్రామప్రజలకు త్రాగునీరు అందించేది. మిషన్ భగీరథ పథకం ద్వారా వేసిన పైప్‌లైన్ల ద్వారానే వచ్చిన నీటిని వినియోగించుకోవాలని పాత బావుల ద్వారా వచ్చే నీటిని వినియోగించుకుంటే ఏ సమస్య వచ్చినా మాకు సంబంధం లేదనే విధంగా అధికారులుచెప్పడం కొంత గ్రామీణ ప్రాంత ప్రజాప్రతినిధులకు ఆర్థికభారంతో కూడిన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎందుకంటే ఆ బావికి బిగించిన మోటారు,పైప్‌లైన్లు రిపేరు వస్తే ఆ ఖర్చు ప్రభుత్వం భరించదని అధికారులు చెప్పడం జరుగుతుందని సర్పంచ్‌లు అంటున్నారు. ఇలాంటి సమయంలో ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మహబూబాబాద్ మండలంలోని విఎస్ లక్ష్మీపురం గ్రామ శివారు హజరియాతండ గ్రామపంచాయతీ పరిధిలోని కొన్ని తండాలకు ఇప్పటికీ త్రాగునీటి సమస్యతో గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తండాలో చేతిపంపు ఉన్నా అది పనిచేయకపోవడంతో ప్రొద్దున్నే సమీపంలో ఉన్న వ్యవసాయ బావుల నుండి నీరు తీసుకొని ఇంటి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. తండా ప్రక్కనే లక్షలు ఖర్చుచేసి మిషన్‌భగీరథ పథకం ద్వారా ఓవర్‌ట్యాంక్ నిర్మాణం చేసినా భగీరథ నీరు మాత్రం తండా ప్రజల దాహం తీర్చడంలేదు. అనేకమార్లు ఆ తండా వార్డుసభ్యులు గ్రామసభలలో కాకుండా అనేక సందర్భాలలో మా తండాకు నీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్కారం చూపాలని తెలిపినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని అన్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఇప్పుడు ఎండలు



తీవ్రరూపం దాల్చుతున్నాయని ఇలాంటి సమయంలోనే నీటి ఎద్దడి ఇలా ఉంటే ఇంకా మూడునెలలు ఎండల తీవ్రత వలన మా పరిస్థితి ఎలా ఉంటుందో అధికారులు గాని, ప్రజాప్రతినిధులుగాని అర్థంచేసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

**త్రాగునీటితో అల్లాడుతున్న మంగ్యా తండావాసి మంగమ్మ**



మాది మంఖ్యతండా సుమారు 20నుండి 25ఇండ్లు ఉంటాయి. ఎండాకాలం వచ్చిందంటే వ్యవసాయ బావుల నుండి త్రాగునీటి కోసం నీళ్ల తెచ్చుకుంటాం. ఎప్పుడు మాకు ఇవే ఇబ్బందులు. మా తండా ప్రక్కన ఓవర్‌ట్యాంక్ నిర్మించారు. అయినా ఫలితంలేదు. మిషన్‌భగీరథ పైప్‌లైన్ వేశారుగాని చుక్కనీరు కూడా రావడంలేదు. తండా వార్డు సభ్యులకు అనేకసార్లు చెప్పినా ఫలితంలేదు. మాకు వేసవిలో త్రాగునీటి ఎద్దడిని తీర్చాలి.

ఆ తండాకు త్రాగునీటి సమస్య ఉందని నాకు తెలియదు.

**సర్పంచ్ : గుగులోతు రెడ్యా :** త్రాగునీటి సమస్య ఉందని ఆ ప్రాంత ప్రజలు నా దృష్టికి తీసుకరాలేదు. అలా ఉంటే అధికారులతోమాట్లాడి మిషన్ భగీరథ ద్వారా నీరందిస్తాం.

# సర్పంచ్ నవ్యని నేనెప్పుడూ చూడలేదు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామంలో సమస్యలు తన దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత సర్పంచ్‌దేనని అని రాజయ్య పేర్కొన్నారు. అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదని, తాను నవ్యను ఎప్పుడూ చూడలేదని ఆయన వ్యాఖ్యానించారు. నవ్యను చిన్నచూపు చూసే ధోరణి తనది కాదని రాజయ్య స్పష్టం చేశారు. రూ.25లక్షల ప్రభుత్వ నిధులు ప్రకటించి వివాదానికి చెక్ పెట్టారు రాజయ్య. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తాను మాట్లాడిన ప్రతి మాట నిజమేనని రాజయ్య సమక్షంలోనే వ్యాఖ్యానించారు. ఏ అన్యాయం జరిగినా ఒర్చుకోవద్దని ఆమె మహిళా లోకానికి పిలుపునిచ్చారు. మహిళలకు అన్యాయం జరుగుతుందోనని, అన్యాయాలు, అరాచకాలను గురిచేస్తున్నారని నవ్య ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాల్లో అయినా, పార్టీలో అయినా మంచి, చెడు ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. ఎవరు వేధించినా వారి భరతం పడితానని .. ఏ స్థాయిలో ఉన్నా మహిళలకు విలువ, గౌరవం ఇవ్వాలని నవ్య కోరారు. తప్పు చేసినట్లు ఒప్పుకుంటే క్షమిస్తానని ఆమె స్పష్టం చేశారు. పిచ్చి వేషాలు వేస్తే పెట్రోల్ పోసి తగలబెడతానని నవ్య హెచ్చరించారు. నేను మాట్లాడిన ప్రతి మాట నిజం .. రాజయ్య సమక్షంలోనే సర్పంచ్ నవ్య ఆరోపణలు తాటికొండ రాజయ్యే నవ్యకు మద్దతుగా నిలిచి గ్రామ సర్పంచ్‌గా చేశారని ఆమె భర్త ప్రవీణ్ తెలిపారు. ఆయన తోడ్పాటుతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. మధ్యలో కొన్ని మనస్పర్థలు వచ్చిన మాట నిజమేనని ఆయన అన్నారు. అయితే తమ వ్యక్తి గత సమస్యల కంటే గ్రామ అభివృద్ధే ముఖ్యమంత్రి ప్రవీణ్ వెల్లడించారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఇది ఆత్మగౌరవ పోరాటమేనని ప్రవీణ్ పేర్కొన్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకునేందుకు తాము సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు.

**మహిళా లోకాన్ని క్షమాపణలు కోరుతున్నా..: ఎమ్మెల్యే రాజయ్య**

ఇటీవల వరకు జరిగిన పరిణామాలకు తాను చింతిస్తున్నానని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. తెలిసో తెలియకో తప్పులు చేసి ఉంటే మహిళా లోకాన్ని క్షమాపణలు కోరుతున్నానాను అని ఎమ్మెల్యే రాజయ్య పేర్కొన్నారు. తన వల్ల మహిళల ఆత్మగౌరవానికి అన్యాయం జరిగి ఉంటే మన్నించాలని, జానకీపూర్ అభివృద్ధికి నా వంతు కృషి చేసేందుకు ఇప్పుడే రూ.25లక్షలు మంజూరు చేస్తున్నానని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రవీణ్‌ను చూసే సర్పంచ్ టిక్కెట్ ఇచ్చాను. అప్పటివరకు నేను నవ్యను అసలే చూడలేదు అని రాజయ్య తెలిపారు.

# నియోజకవర్గంను ఆరోగ్య పథంలో నడిపించటమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

**భూపాలపల్లి, మార్చి12, ప్రభాతవార్త:** భూపాలపల్లి నియోజక వర్గంను అభివృద్ధి పథంలోనే కాకుండా ఆరోగ్య పథంలో నడిపించటమే జిఎంఆర్ఎం ట్రస్ట్ లక్ష్యమని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మారథాన్ 2కే రన్ కార్యక్రమంను నిర్వహించగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ సురేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆరోగ్య విషయంలో కూడా అందరిని అప్రమత్తం చేయటం కోసం 2కే రన్ కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమంను పండుగలా నిర్వహించటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతి మనిషి వయస్సుతో సంబంధం లేకుండా ఉదయం పరిగెత్తినట్లయితే రోజంతా ఉత్సాహంగా ఉంటారని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. ఈ 2కే రన్‌లో సింగరేణి, జెన్‌కో, పోలీసులు, ఇతర డిపార్ట్‌మెంట్‌లకు చెందిన వారు పాల్గొనటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ సారి పాల్గొనటం పట్ల హర్షం ప్రకటించారు. 30 నిమిషాల వ్యవధిలో 5 కిలో మీటర్లు పరిగెత్తడం ఆనందంగా ఉందని, 65 ఏళ్లు దాటిన




బ్రహ్మమహేశ్వర్‌రావును కలెక్టర్ అభినందించారు. 21కే, 10కే, 5కే రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఈ రన్‌లో 700 మంది యువతి, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గండ్ర గౌతమ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా యువజన, క్రీడల అధికారిణి బుర్ర సునిత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు పలువురు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్

(మొదటి పేజీ తరువాయి..)

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





(మొదటి పేజీ తరువాయి..)

**కొడకండ్ల, మార్చి12 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా గౌడ సోదరులు ఒక తాటిచెట్టుకు మంత్రి దయాకర్‌రావు పేరుపెట్టుకున్నట్లు కల్లు ఒక పట్టుపట్టాలని వారు అభ్యర్థించడంతో వారి కోరిక మేరకు మంత్రి దయాకర్‌రావు కల్లు రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని, అతి చిన్నకుటుంబంలో పుట్టి గొప్ప స్థాయికి ఎదిగిన వ్యక్తి అని, ఆయన కేవలం వ్యక్తి మాత్రమే కాదని ఒక శక్తిఅన్నారు. నిజాం పాలనపై తిరుగుబాటు చేసి బానిస పాలనపై యుద్ధం ప్రకటించారని, ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టమని, ఆయన పోరాటం భావితరాలకు స్ఫూర్తి అని అందుకే సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని అన్నారు. అలాగే సీఎం కేసీఆర్ మనసునున మహారాజు అని, హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక భవనం ఏర్పాటు చేస్తున్నారని, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాలు కట్టించామన్నారు. గిరక తాళ్లు ఏర్పాటు చేయాలని, కల్లు బాగా వస్తుందని రెండేళ్ల కింద పాలకుర్తి నియోజకవర్గంలో గిరకతాళ్లు పెట్టించినట్లు తెలిపారు. ఆదిశగా గౌడ సోదరులు ఆలోచించాలని, అవసరమైన స్థలం కూడా కేటాయిస్తానని, సీఎం గౌడ్‌లకోసం ఎంతో చేస్తున్నారన్నారు. వైన్‌షాపుల్లో పదిహేనుశాతం రిజర్వేషన్లు కల్పించారని, కంఠమహేశ్వర దేవుడిపేరున నియోజకవర్గంలో 20కిపైగా గుడులు కట్టించినట్లు, మండలకేంద్రంలో కమ్యునిటి హాలకాకుండా మినీ ఫంక్షన్‌హాలు నిర్మాణం చేస్తానని, 20లక్షల రూపాయలు అదనంగా ఇస్తానని అన్నారు. జనగామకు సర్వాయిపాపన్న పేరు ఆలోచిస్తున్నాని అన్నారు. అనంతరం గౌడ నాయకుడు నాగపురి రాజలింగం మాట్లాడుతూ సర్వాయి పాపన్న చరిత్ర గొప్పదని, 12మందితో ప్రారంభించి 12వేల మంది సైన్యాన్ని తయారుచేశాడని, పాపన్న చరిత్ర ప్రపంచానికి ఇంకా తెలియాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం పాపన్న జయంతి, వర్ధంతి నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మంత్రి దయాకర్‌రావు కూడా పాపన్న విగ్రహాలు పెట్టిస్తున్నవారిని అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి ఉత్సాహంగా వేడుక జరిపారు. అదేవిధంగా కొడకండ్ల, జలాలుపురం రోడ్డుకు సోలార్ వరకు 1300మీటర్ల నిర్మాణం పనులకు మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల గౌడసంఘం నాయకులు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అవసరం

**- టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభలో వక్తలు**

**రెజొనెన్స్ ఇన్ఫోలో ఆడిపాడిన విద్యార్థులు**




ఖమ్మం విద్యావిభాగం, మార్చి 12 (ప్రభాతవార్త): స్థానిక వీడీవోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత మోటివేటర్ వెంకట రమణ, రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కె.శ్రీధర్‌రావు, నీలిమలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మోటివేటర్ వెంకట రమణ మాట్లాడుతూ.. గురువు దేశ ప్రతిష్ఠ, ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశనుంచి మంచి క్రమశిక్షణ తోడ్పడుతుందని, అటువంటి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన రెజొనెన్స్ పాఠశాలలో మాత్రమే జరుగుతుందని తెలిపారు. ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. శక్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకొని సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తల్లిదండ్రులను, అధ్యాపకులను గౌరవించాలని సూచించారు. కె. శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు మొదటి గురువుల తల్లిదండ్రులేనని, వారి తరువాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వాటిని అధిగమించాలని, తద్వారా విజయానికి చేరువ అవుతామని తెలిపారు. నీలిమ మాట్లాడుతూ.. పాఠశాల జీవితం బంగారం లాంటిదని, ఈ బాల్యం సున్నితం, చాలా విలువైనదని, పాఠశాల దశలో వేసే పునాది జీవితకాలం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మొగల్ అన్వర్‌బేగ్, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పర్యటించిన పొంగులేటి

ఖమ్మం, మార్చి 12 (ప్రభాతవార్త): ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్‌రోడ్‌లోని మణికంఠ నగర్ కాలనీ, గొల్లగూడెం, రెడ్డిపల్లి, కాచిరాజుగూడెం, చిన్నతండా, ఖమ్మం నగరంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్, తల్లాడ మండలంలోని వెంకటగిరి, దమ్మపేట మండలంలోని అంకపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు హాజరై పట్టువస్త్రాలను కానుకగా అందించారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా పలు దేవాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా ఎక్సలెంట్ పాఠశాల 20వ వార్షికోత్సవం



అశ్వాపురం, మార్చి12, ప్రభాతవార్త. మండలకేంద్రంలోని ఎక్సలెంట్ పాఠశాల 20వ వార్షికోత్సవం శనివారం ఓం శక్తి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సతీమణి సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్సలెంట్ పాఠశాలలు నిర్వహిస్తున్న అన్ని ప్రాంతాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలువేసే విధంగా విద్యాబోధన అందిస్తున్న పాఠశాలల చైర్మన్ మరియు డైరెక్టర్లు యూసఫ్, ఖాదర్, గబ్బర్, ఖాన్‌లను అభినందించారు. చైర్మన్ యూసఫ్, డైరెక్టర్లు



మాట్లాడుతూ మండలంలో 20సంవత్సరాలుగా పాఠశాలను నిర్వహిస్తున్నామని, ఇన్ని సంవత్సరాలుగా మా పాఠశాల యాజమాన్యాన్ని ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్స్‌పాల్ లెనిన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రిన్స్‌పాల్‌గా బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి, 20యేండ్లుగా నన్ను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు

# సంకల్ప బలంతోనే తలసేమియాను జయించాడు

**- వైద్యులు నారాయణమూర్తి, సాయి భార్గవ్**

**- బోన్‌మ్యారో చికిత్స చేయించుకుని వచ్చిన చిన్నారికి స్వాగతం పలికిన సంకల్ప సంస్థ**



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 12 (ప్రభాతవార్త): తలసేమియా వ్యాధిపై విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే చిన్నారులను వ్యాధి నుండి విముక్తి కల్పించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిదని వైద్యులు నారాయర్‌మూర్తి, సాయిభార్గవ్‌లు పేర్కొన్నారు. ఏడు సంవత్సరాలుగా తలసేమియాతో బాధపడుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బెంగుళూరులో బోన్‌మ్యారో వైద్య చికిత్స చేయించుకుని విజయవంతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో ఆదివారం తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. చిన్నారికి సంస్థ బాధ్యులు, వైద్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ.. ఎంతో ఖర్చుతో కూడుకుని పెద్ద వైద్య చికిత్సగా పేరున్న బోన్‌మ్యారో చికిత్స చేయించుకున్న చిన్నారికి అభినందనలు తెలిపారు. సంకల్ప సంస్థకు ఇదో మైలురాయి అన్నారు. ఈ చికిత్స విజయవంతం అయితే చిన్నారులకు ప్రతి 20 రోజులకు రక్తం ఎక్కించుకున అవసరం లేకుండా పోతుందన్నారు. చికిత్స చేయించుకుని నాలుగు నెలల తర్వాత తిరిగి సొంత ప్రాంతానికి వచ్చిన చిన్నారి ఆరోగ్యం పట్ల మరో 10 నెలలు జాగ్రత్తగా ఉండాలని, బయట వ్యక్తులను కలవకుండా ఇంటిలోనే ఉంటూ విశ్రాంతి తీసుకోవాలన్నారు. సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్ మాట్లాడుతూ.. సంస్థ చేస్తున్న సేవలను నమ్మి తమతో నడుస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. 20 లక్షల నుండి 30 లక్షల ఖర్చుతో కూడుకున్న ఈ బోన్‌మ్యారో వైద్యచికిత్సను బెంగుళూర్ సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అతి తక్కువ ఖర్చుకు చేయించినట్లు తెలియజేశారు. చిన్నారికి వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకు తమ సంస్థతో కలిసి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి అందించారని, అందరి సహకారంతో తలసేమియా నుండి ఒక చిన్నారిని విముక్తి చేయగలిగామని అన్నారు. చిన్నారికి స్వాగతం పలికిన వారిలో వైద్యులు లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షులు పావని, ఉదయ్ భాస్కర్, అనిత, ఉపేందర్, వీఆర్‌వీయా సంస్థ సభ్యులు బోస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

**-చిన్ననల్లబెల్లి టీంపై గెలుపొందిన దబ్బనూతుల టీం**

**-మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న తోట రమేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలో ములకపాడు గ్రామం వద్ద ఆదివాసీ ఉన్నత ఉద్యోగి అయిన కే.వీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పలు గ్రామాల యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దబ్బనూతుల వర్సెస్ చిన్నబెల్లి మధ్య కొనసాగగా దబ్బనూతుల టీం గెలుపొందగా ఆ టీంలో ఉత్తమ ప్రతిభ కనపరిచి 29 బాల్స్‌కు ఆరు ఫోర్లు కొట్టి 41 పరుగులు తీసిన దబ్బనూతుల టీం క్రీడాకారుడు తోట రమేష్‌కు మ్యాన్ ఆ మ్యాచ్ అవార్డును, షీల్డ్‌ను గౌరవరం పీఈటీ కుంజా వెంకటేష్, వెలుగు సీసీ రాము చేతులమీదుగా అందించారు. మరో మ్యాచ్‌లో చింతలవర్సెస్ లక్ష్మీనగరం మధ్య కొనసాగగా చింతలగూడెం టీం విజయం సాధించింది. మరొక మ్యాచ్‌లో



కాటాయిగూడెం వర్సెస్ గౌరవరం టీం మధ్య కొనసాగగా కాటాయిగూడెం జట్టు విజయం సాధించింది. మరొక మ్యాచ్‌లో పైడిగూడెం వర్సెస్ శ్రీనగర్ కాలనీ జట్టు తలపడగా శ్రీనగర్ కాలనీ టీం విజయం సాధించింది. శ్రీనగర్ కాలనీ టీం ఆటగాడు శ్రావణ్‌కు దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెల్లా శేఖర్, జుంజురి జైసింహా, చేతులమీదుగా షీల్డ్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు సోందె మల్లుదొర, హేమంత్, ముత్యాలరాధ, రఘు, సుమన్, ప్రదీప్‌వర్మ, రాజ్, ఎస్.ఎస్.రెడ్డి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.




## కిడ్నీ బాధితునికి ఆర్థిక చేయూత

కాటారం, మార్చి 12, (ప్రభాతవార్త)



కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజేందర్ గత కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కాగా ఆదివారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈమేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, చీర్ల బాపురెడ్డి, అజ్మీర వేణు నాయక్, అజ్మీర దేవా నాయక్, గ్రామ మహాజన అధ్యక్షురాలు మంతెన భవాని సతీష్, తాటి రాజ్ కుమార్, పాగే రజాకర్, పాగే సమ్మయ్య, పాగే మల్లయ్య, బొల్లి రాములు తదితరులు ఉన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు విద్యార్థుల ఎంపిక

మొగుళ్లపల్లి, మార్చి 12, (ప్రభాతవార్త)

మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో జడ్పీహెచ్ఎస్ మొట్లపల్లి పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న రాయరాకుల వినయ్, పొడిశెట్టి అభిరామ్‌లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నరసింహ స్వామి తెలిపారు. ఇది సంవత్సరంనకు రూ.12వేల చొప్పున ఇంటర్ విద్య పూర్తయ్యే వరకు అనగా నాలుగు సంవత్సరాలు ఈస్కాలర్ షిప్‌ను అందజేస్తారని తెలిపారు. ఈయొక్క స్కాలర్ షిప్ ఉన్నత చదువులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరీక్షలో విజయం సాధించడానికి కృషి చేసిన గైడ్ ఉపాధ్యాయులు బి.వీరయ్య, ఉమారాణిలతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## సర్వే మజ్దూర్ పోస్టులకు పరీక్షల నిర్వహణ

భూపాలపల్లి, మార్చి12, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న సర్వే మజ్దూర్ పోస్టులకు ఆదివారం వ్రాత పరీక్షను నిర్వహించారు. పట్టణంలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో భూపాలపల్లి ఏరియాలో 8 సర్వే మజ్దూర్ (అండర్ గ్రౌండ్) పోస్టులు ఖాళీగా ఉండగా 186 మంది దరఖాస్తు చేసుకోగా 131 మంది వ్రాత పరీక్షకు హాజరైనట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై లాటరీ ద్వారా ప్రశ్నా పత్రంను ఎంపిక చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎంపిక కమిటీ ఛైర్మన్ బండి వెంకటయ్య, అజ్మీర తుకారాం, సిహెచ్‌రాజగోపాల్ పర్యవేక్షించగా పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఎంవిటిసి మేనేజర్ రామన్ వి పాటక్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జి ఎస్ రవీందర్ ఆయా గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -ఉద్యమకారుల సదస్సుకు తరలిన నాయకులు

మల్హర్‌రావు, మార్చి 12, (ప్రభాతవార్త)



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటాలు చేసిన ఉద్యకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, ఉద్యకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన ఉద్యకారుల సదస్సుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్, పోలోజు సత్యనారాయణ, బోయిన రాజయ్య, కొండ్ర సారయ్య, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాషా, గద్దం సమ్మక్కలు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈసందర్భంగా పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఉద్యమించిన ఉద్యమకారులకు రాష్ట్ర ఏర్పాటు జరిగాక స్వరాష్ట్రంలో తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం జార్ఖండ్ రాష్ట్ర తరహాలో ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి ఉద్యమకారులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు, రూ.10వేల ఫెన్షన్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఐదుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

టేకుమట్ల, మార్చి 12, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆకినపల్లి గ్రామానికి చెందిన ఓ దళిత మహిళను కులం పేరుతో దూషించినందుకు టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన ఐదుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మొగుళ్ళపల్లి మండల ఆకినపెల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ ప్రేమ వ్యవహారం పై టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన అయిదుగురు వ్యక్తులు కులం పేరుతో దూషించినందుకుగానే అట్టి మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ1 బొల్లు రమణారెడ్డి, ఏ2 బొల్లు విజయ, ఏ3 వసంత ఏ4 నాగరాజు, ఏ5 మాధవరెడ్డిల పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇట్టి విషయమై పోలీసులు సంక్షిప్త సమాచారాన్ని తెలియజేయడానికి నిరాకరించారు. ఇటి కేసు శనివారం నమోదు కాగా ఆదివారం భూపాలపల్లి డిఎస్పీ రాములు ఎఫ్ఐఆర్ నమోదైన వ్యక్తుల ఇంటికి వచ్చి దర్యాప్తు నిర్వచించి, ఫిర్యాదుకు సంబంధించిన వివరాలు తర్వలో వెల్లడిస్తామని డీఎస్పీ రాములు తెలిపారు.

## ఇల్లెందు అడితికి తప్పిన పెను ప్రమాదం

ఇల్లెందు రూరల్, మార్చి 12 - (ప్రభాతవార్త):

ఇల్లెందు అటవీ శాఖ అడితికి పెను ప్రమాదమే తప్పింది. కొంతమంది ఆకతాయిలు వికృతి చేష్టలకు లక్షల్లో విలువ చేసి దుంగలు అగ్నికి ఆహుతైపోయేవి. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అడిగి చుట్టూ పక్కల మంటలు ఒకేసారి ఎగిసిపడ్డాయి. అప్పటికప్పుడే అప్రమతనతమైన ఫారెస్టు అధికారి కారం వెంకటేశ్వర్లు బేస్ క్యాంప్ బృందంతో అడిగి చుట్టూ బ్లోయర్‌తో మంటలు దగ్గరికి చేరకుండా చేశారు. దీంతో మంటలు అడితి సమీపిస్తాయని భయంతో వెంటే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. చుట్టుపక్కల ట్యాంకర్లతో నీళ్లను కొట్టడం జరిగింది. లక్షల ఖరీదు చేసే విలువైన దుంగలు కొన్ని రోజుల కిందట పట్టుబడ్డాయి. ఇసుక ట్రాక్టర్ అగ్నికి ఆహుతైపోయాయి. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఆడతి అగ్నికి ఆహుతి అయ్యేదని, అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించి తగు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులు కోరుతున్నారు.

## సుజాతనగర్ చేరుకున్న మాదిగల సంగ్రామ యాత్ర

సుజాతనగర్, మార్చి 12 - (ప్రభాతవార్త):

సుజాతనగర్ మండల కేంద్రానికి మాదిగల సంగ్రామ యాత్ర ఆదివారం చేరుకుంది. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఈ పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా మండల మాదిగ ఐక్యవేదిక నాయకులు ఈ యాత్రకు స్వాగతం పలికారు. దీన్ దయాల్ పండిత్ సిద్ధాంతాన్ని బీజేపీ ప్రభుత్వం మర్చిపోయిందని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ విమర్శించారు. సుజాతనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసిన అనంతరం యాత్రను ఉద్దేశించి బిక్షపతి మాట్లాడారు. హిందువులకు ఆరాధ్యదైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి భద్రాద్రి శ్రీరాముడు సాక్షిగా వర్గీకరణపై మాట ఇచ్చి తప్పిన బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, రాజా, పెరియార్, కృష్ణ, కొప్పుల తిరుపతి, కాంతారావు, పుల్లూరి కుమార్, కూరపాటి సునీల్ మాదిగ, కనకం రవి, క్రాంతి, నరసింహారావు, లత, మిర్యాల రమాదేవి, తెల్లం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

### -బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కీర్తిరెడ్డి

చిట్యాల, మార్చి 12, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని భూపాలపల్లి బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ అధ్యక్షతన బిజెపి బూత్ స్వశక్తి అభియాన్ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయి నుండి బూస్థాయి లెవల్‌లో కమిటీలను పూర్తిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. స్వశక్తి కేంద్రాల ద్వారా రాష్ట్రపతి ప్రసంగంతో పాటు ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వెల్లేలా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ వైఫల్యాలు, అవినీతి కుటుంబ పాలనకు వ్యతిరేఖంగా బూత్ స్థాయి నుంచి సొసైటీ కేంద్రాల ఇంచార్జ్లు పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాదరావు, జిల్లా అధికార ప్రతినిధి పాలెపు రాంబాబు, నాయకులు వెన్నంపల్లి పాపయ్య, చాడ రఘునాథ్ రెడ్డి, ఎరుకల గణపతి, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, గుండ మణికుమార్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

చర్ల, ప్రభాతవార్త :

ఈ నెల 14వ తేదీన రైతు వేదిక కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల, లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టీఎస్ఎన్పీడీసీఎల్ ఫోర చైర్పర్సన్ పీ.సత్యనారాయణగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునఃరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, లో వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్స్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాత పూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుండి 1 గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు. కావున చర్ల, దుముమగూడెం టీఎస్ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టెక్నికల్ మెంబర్ కే.తిరుమలరావు, ఆర్.చరణ్దాస్ (ఫైనాన్షియల్ మెంబర్), ఎన్.నరేంద్ర (ఇండిపెండెంట్ మెంబర్)లు ఉన్నారు.

## పోడు పట్టాలు ఆదివాసీలకే పూర్తి హక్కు -జీఎస్పీ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం గుప్పెన్నగూడెం గ్రామంలో కాక సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1830 సంవత్సరాల నుండి ఆనాధిగా అడవిని నమ్ముకుని అడవిని కాపాడుకుంటూ పోడు భూమి వ్యవసాయం సాగుచేస్తూ ప్రత్యేకమైన జీవన సంస్కృతి సంప్రదాయాలు అవలంభిస్తున్న ఆదివాసీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు ఖచ్చితంగా ఇవ్వాలందేనని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఏజెన్సీలో చొర బాటుదారులు వచ్చి వారికి అన్ని పార్టీలు వారు మద్దతు పలుకుతూ అందరికి పట్టాలు ఇవ్వాలనడం హాస్యాస్పదం అని, ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారంగా గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని అనడం దానికి మేము స్వాగతిస్తున్నామని, వందల ఎకరాలు గిరిజనేతరుల ఆధీనంలోనే ఉన్నాయని, అసెంబ్లీలోనే స్వయానా కేసిఆర్ చెప్పారని అన్నారు. ఈ సమావేశంలో పాయల అరవింద్, శ్యామల దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దుమ్ము గూడెం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామం వద్ద ప్రధాన రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. మహిళల పట్ల బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బిజేపీ పార్టీ వైఖరిని అద్దం పట్టే విధంగా ఉందని నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ఆ పార్టీ కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తెల్లం భీమరాజు, సోడి తిరుపతిరావు, సర్పంచ్లు మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, కణితి లక్ష్మణ్, కెల్లా శేఖర్, మోత్కూరి శ్రీకాంత్, జిలకర గంగరాజు, జంగిటి రాము, తదితరులు పాల్గొన్నారు.

# పేద దళితులకు దరి చేరని దళిత బంధు

**-దళిత బంధు కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు**

**-పైరవికారులకేనా పథకం అంటూ ప్రశ్నిస్తున్న వైనం**

**-పేదరికంలో అల్లాడుతున్న ఓ దళిత కుటుంబం**

**-దుమ్ముగూడెంలో దళితబంధు కింద 15 యూనిట్లు అందజేత**

**-ఇంకా ఎంతో మంది నిరుపేదలు ఎదురుచూపులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం పేద దళితులకు దరి చేరట్లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఎంతో మంది పేద దళితులు ప్రభుత్వం అందించే దళిత బంధు కోసం ఎదురుచూస్తూ ఎంతో ఆశతో ఉన్నారు. కొంతమంది పైరవీకారుల ద్వారా ప్రయత్నిస్తేనే దళిత బంధు అందుతుందని దళారులు చేతివాటం చూపిస్తూ దళితులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దుమ్ముగూడెం మండలంలో అనేకమంది నిరుపేద దళితులు దళితబందు పథకం తమ దరి చేరట్లేదని ఆందోళన వెలుబుచ్చుతున్నారు. మండల పరిధిలోని ఆంధ్రకేసరినగర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత కుటుంబం పేదరికంతో అల్లాడుతున్న వైనం ప్రభాతవార్త కంట పడింది. ఇలాంటి కుటుంబాలు ఎన్నో పేదరికంలో మగ్గుతూ కూలీ, నాలీ చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. నిజంగా ఇటువంటి వారి కోసమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు పథకం దరి చేరితే ఆ కుటుంబాలు పేదరికం నుండి అభివృద్ధి బాటలో పయనించే అవకాశాలు మిండుగా ఉన్నాయి. ఇకపోతే ప్రభుత్వం అందించే దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారుల సంఖ్యను పెంచాలని దళిత కుటుంబాలు కోరుకుంటున్నాయి. ఇప్పటివరకు దుమ్ముగూడెం మండలంలో మొదటి విడతగా 17 యూనిట్లే మంజూరు అయ్యి దళిత కుటుంబాలకు తేగా ఇంకా ఎంతో మంది దళిత కుటుంబాలు దళిత బంధు పథకం కోసం ఎదురుచూస్తున్నాయి.

**-పేదరికంలో అల్లాడుతున్న కుటుంబం**

దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆంధ్రకేసరి నగర్ గ్రామంలో కోరె క్రిష్ణజ్యోతి అనే దంపతులకు ఆరుగురు సంతానం. అందులో ఒక అమ్మాయికి పెళ్ళి అవ్వగా మరో ఐదుగురు పిల్లలతో పేదరికంలో మగ్గుతున్నారు. ఎటువంటి ఆధారం లేక కాలం వెల్లబుచ్చుతూ తమ పేదరికాన్ని ప్రభాతవార్తకు చెబుతూ కన్నీరుమున్నీరు అయ్యారు. కోరె క్రిష్ణ, జ్యోతి దంపతులకు ప్రస్తుతం ఇద్దరు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల తమ కూతురు గీతను 8వ తరగతి వరకే చదివించి చదువు మానిపించామని, అబ్బాయి ప్రదీప్ తమతో పాటు కూలీ పనులకు వస్తూ కుటుంబాన్ని లాగుతున్నాడని తెలిపారు. అలాగే చిన్నపిల్లలైన హరిణి, హర్షిణి, ప్రణయ్ సమీప శ్రీనగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నాడని, రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి ప్రభుత్వం దళితుల అభివృద్ధికి అందించే దళిత బంధు పథకం అందితే తమ పిల్లల భవిష్యత్తు పునాది వేసినట్లు అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమ కుటుంబంలో ఏడుగురు సభ్యులు ఉండగా ముగ్గురికి మాత్రమే ఆహార భద్రత ద్వారా బియ్యం అందుతున్నాయని, 35 కేజీల అందాల్సిన బియ్యానికి 15 కేజీలు మాత్ర మే అందుతున్నాయని వాపోయారు. ఎన్ని పర్యాయాలు కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని కన్నీరు మున్నీరు పెట్టుకున్నారు.

**కాలం మారినా .. కట్టెల పొయ్యిమీదే కొనసాగిస్తున్న వంట**

నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కోరె కృష్ణ కుటుంబం కాలం మారుతున్నా కట్టెలపొయ్యి మీదే వంటను కొనసాగిస్తున్నారు. గ్యాస్ పొయ్యి కొనడానికి డబ్బులు లేవని, కట్టెలు తెచ్చుకుంటేనే ఆ పూట వంట వండి కుటుంబసభ్యులకు కడుపునింపుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మా లాంటి కుటుంబాలు ఎన్నో ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నాయంటూ ప్రభాతవార్త ముందు తమ ధీన స్థితిని వెల్లబుచ్చుకున్నారు.

**-నిరుపేదలకు ముందుగా దళిత బంధు అందించాలి**

పైరవీకారులకే కాకుండా నిజంగా నిరుపేద బ్రతుకులు బ్రతుకుతున్న దళిత కుటుంబాలకు దళిత బంధు అందిస్తే ఎంతో మంది పేదరికం నుండి బయట పడతారని ఆ కుటుంబం చెపుతుంది. తమ వద్ద పైరవీ చేయడానికి పైసలు లేవని, ప్రభుత్వమే నిరుపేద దళితులను గుర్తించి ముందుగా దళిత బంధు పథకాన్ని వారికి అందించాలని కోరుకుంటున్నారు. చిన్నపాటి చుట్టు గుడిసెలో ఉంటూ తమ జీవన పరిస్థితిని అధికారులు గుర్తించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కూడా తమ బ్రతుకులను గుర్తించి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరుకుంటున్నారు.

## మీ కోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :



మీ కోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారంతపు జీవితకాలం - ప్రతీ ఆదివారం న్నదానం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం సుబ్రహ్మణం, హిమజ దంపతుల సహకారంతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 350 మందికి అన్నదానం చేశారు. అదేవిధంగా హైద్రాబాద్ వాస్తవ్యులు రమాకాంత్ అనురాధ దంపతుల సహకారంతో 200ల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. గత వారం కంటే అధిక సంఖ్యలో ప్రజలు రావడం, వారికి ఎంత అవసరమో తెలియజేస్తుందని అన్నారు. ఇలా అన్నదానం చేయడం మనస్సుకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల రమణ మాస్టారు, మర్ల ప్రసాద్, దత్తు, ఎంవీఎస్ఎన్ చారి, దొడ్డి సూరిబాబు, గొట్టిపాటి శ్రీనివాసరావు, తాండవ రాయుడు, ఇర్సవడ్ల రాము, రమణారావు, ఇర్ప తిరుపతిరావు, సొల్లంగి నాగేశ్వరరావు, దొడ్డ ప్రభుదాస్, అలవాల మురళి, తిరువాయిపాటి రాజేష్, మర్ల రాజా, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననల్లిబెట్టి గ్రామంలో కొనసాగుతున్న సీసీఏ క్రికెట్ టోర్నమెంట్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో సీసీఏ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం కొనసాగింది. ఎర్రబోరు, రామారావుపేట గ్రామాల మధ్య జరిగిన మ్యాచ్లో రామారావుపేట జట్టు విజయం సాధించింది. మంగువాయిబాడువా, పైడాకులమడుగు గ్రామాల మధ్య జరిగిన మ్యాచ్లో పైడాకులమడుగు జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్లుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సీపీఐ నాయకుడు కుంజా శ్రీనివాస్, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కాంగ్రెస్ నాయకులు తెల్లం హరికృష్ణ, రేసు శ్రీను, ఉపసర్పంచ్ మడకం భూపతిరావు, కణితి లక్ష్మణ్, చేతులమీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఫీల్డ్ను అందించారు. ఈ కార్యక్రమంలో సీసీఏ నిర్వాహక కమిటీ సభ్యులు తునికి కామేష్, రవి, చంటి, జయరావు, రాజు, సాయి, నాగార్జున, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న శ్రీచైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎబీవీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. ఆదివారం ఎంఇవో కార్యాలయంలో ముందు ధర్నా అనంతరం ఎంఈవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. నర్సంపేట పట్టణంలోని చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కార్యాలయం ముందు ధర్నా అనంతరం ఎంఈవోకి వినతిప్రతం అందజేశారు. శ్రీచైతన్య యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వేధింపులను గురిచేస్తూ సంఘటన నర్సంపేటలో ఉంది. ఫీజు చెల్లించని విద్యార్థులను తరగతి గదుల్లో నిలబెట్టి పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. అదే కాకుండా ఒక స్కూల్ స్థాపించినప్పుడు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతుల గదులతో పాటు విద్యార్థులకు మరుగుదొడ్లు, విద్యార్థుల క్రీడా స్థలం, ఫైర్ ఫెసిలిటీస్ ఉండాలి కానీ అవేమీ నర్సంపేట శ్రీచైతన్య స్కూలుకు ఉండవు... సరైన సౌకర్యాలు లేవు అని అడిగిప ఆ విద్యార్థిని మానసిక వేధింపులు తప్పవన్నారు.



సౌకర్యాలు లేవని తెలిసినప్పటికీ కూడా చోద్యంగా చూస్తున్న విద్యాశాఖ అధికారులు కావున జిల్లా శాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీచైతన్య యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పద్ధతి ఆందోళన కార్యక్రమం చేపట్టడం హెచ్చరించారు. కార్యక్రమంలో దినేష్, రాకేష్, రోషన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి




నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన భూమిని పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఇవ్వాలని జీవో 58ని తక్షణమే అమలు చేయాలని యంసిపిఐయు జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. ఆదివారం నర్సంపేటలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన ఇండ్ల స్థలాల నిర్మాణ శిలాఫలకం వద్ద శిలా ఫలకం 2019లో వేసి నేటికి ఇండ్లు నిర్మాణం చేపట్టక పోవడాన్ని నిరసిస్తూ, వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే తప్పుడు వాగ్దానాలు కావించి ప్రచార ఆర్భాటం కావిస్తున్నది తప్ప ఆచరణలో విఫలమవుతున్నదని స్పష్టంగా నర్సంపేటలో డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణం కోసం సేకరించిన భూములను భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎవరికి తోచిన పద్ధతుల్లో వాళ్లు ఆక్రమిస్తుంటే రెడ్మిక్స్ కంపెనీకి చెందిన వాడు తన కబ్జాలో పెట్టుకుంటే ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభించి అట్టి భూమిని కాపాడిన చరిత్ర అందని, ఆ భూమి రక్షణ కోసం పోరాడిన నాయకులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని నేటికి కోర్టుల చుట్టు తిప్పుతున్నారని ఆక్రమించి నటువంటి కబ్జాదారుల నుంచి భూమిని రక్షించలేకపోతున్నారని రెడ్ మిక్సింగ్ కంపెనీ ఎత్తివేసి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ జరుగుతున్నది అంటే ఎంసిపిఐయు చేసిన పోరాట ఫలితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, పార్టీ రాష్ట్ర నాయకులు నాగెల్లి, కొమురయ్య, వంగాల రాగసుధ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం



దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మండలంలోని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రెండు రోజుల పాదయాత్ర ఆదివారం గిర్నిబావికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు అమలు చేయకుండా బీఆర్ఎస్, బిజెపి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా జనకమైన హామీలు ఇచ్చి మభ్యపెట్టి గద్దెకెక్కిన తర్వాత హామీలను విస్మరించి ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా విభజించిన కేసిఆర్ ప్రభుత్వం వరంగల్ జిల్లాకు ఇప్పటి వరకు కలెక్టర్ కార్యాలయాన్ని జిల్లాలో నిర్మించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. కల్లబొల్లి మాటలతో తెలంగాణ ప్రజలను వంచిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి అధికారమే పరమావధిగా పనిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, కందికొండ కుమారస్వామి, రేబల్లె సర్పంచ్ మమత, పేరబోయిన రమ, బుడిమె సురేందర్, పాదయాత్ర సభ్యులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో సమస్యల తిష్ట

### -పట్టించుకోని కౌన్సిలర్





నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

అధికారం భార్యది, పెత్తనం భర్తది పట్టణ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో సమస్యలు రాజ్యమేలుతున్నప్పటికి స్థానిక కౌన్సిలర్ పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వార్డులో మహిళా కౌన్సిలర్ అయినప్పటికి పెత్తనం అంతా భర్తదే అని ఏ సమస్య అడిగినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య ఉందని, డ్రైనేజి కాల్వలు అసంబద్ధంగా నిర్మించడంతో కాల్వల్లో నీరు నిలిచి విపరీతమైన దోమలు వస్తున్నాయని తమ సమస్యలు చెప్పుకోవడానికి పోతే కౌన్సిలర్ భర్త సమస్యలు తీర్చడం కోసం చైర్మన్‌కు చెబుతానని దాటవేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు సైతం తమ గోడును పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. తమ వార్డులో ఏ సమస్యను పరిష్కరించుకోవాలన్నా కౌన్సిలర్ భర్త వద్దకు పోవాల్సి వస్తుందని ఆ వార్డుకు చెందిన మహిళలు నాగలక్ష్మి, సరోజన, కమల, సరిత, చంద్రకళలు వాపోయారు. నిత్యం ఎమ్మెల్యే చుట్టు ప్రదక్షిణలు చేయడం సొంత పనులకే ప్రాముఖ్యతను ఇస్తూ వార్డు సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ వార్డులోని సమస్యలపై చైర్మన్, మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.




## పొదుపులతోనే ఆర్థిక పురోగతి



నర్సంపేట, మార్చి 12, ప్రభాతవార్త

వృదా ఖర్చులను తగ్గించి పొదుపులతోనే ఆర్థిక పురోగతి సాధించవచ్చుని ఇన్నోవేర్ పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార సంఘం నర్సంపేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు ఎండి సాదిక్‌పాషా అన్నారు. ఒకటో వార్డు యందు ఇన్నోవేర్ పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార సంఘం పరిమితి రెండవ విభాగం అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవంలో మహాసభలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపులను పెంపొందించుకొని ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక శశి రాగోపాలన్, డిపి. ఇందిరా, వసుంధర, చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన పూలు, టెంకాయలు, సమర్పించగా పొదుపు సంఘాల పాటలతో గతంలో సభ్యులుగా కొనతసాగి మరణించిన వారి ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు గోనెల ఎనివాస్, డైరెక్టర్లుగా అబ్బుల్ రజాక్, ఎండి. యాకుబ్, రేపక స్వామి, కావటి నాగేశ్వరరావు, ఆంగోతి వీరన్న, నీలం కోటేష్, నర్సయ్య, ఎర్ర మధుసూదన్, మాదాసి సునీల్, రమేష్, ముత్యాల శ్రీనివాస్, చలకంటి కొమురయ్య, మార్గదర్శకులు మల్లూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి




దుగ్గొండి, మార్చి 12, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ ప్రవేశపెట్టి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో ఆదివారం సంగ్రామ పాదయాత్ర మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణకై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పినా నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ తక్షణమే బిల్లు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. ఏప్రిల్ 3 వరకు హైదరాబాద్ నగరానికి చేరుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పాదయాత్ర బృందంతో పాటు ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాలతో బిజెపి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, కొలగాని రవి, మధుకర్, జన్ను రవి, ఇనుముల పూర్ణ, ప్రశాంత్, చిరంజీవి, రవీందర్, చేరాలు, బాబు, రజిత, సంధ్య, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకాలు రావాలంటే బిఆర్ఎస్ పాలనపోవాలి

**●17 నుండి గుంజేడులో గడపగడపకు సీతక్క ●నల్లెల కుమారస్వామి చిత్రపటానికి నివాళులు**
**●కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ●ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క**

**ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :**
ఇందిరమ్మ పథకాలు రావాలంటే బిఆర్ఎస్ పాలనపోయి కాంగ్రేస్ పాలన రావాలని కా ంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రేస్ పార్టీ ములుగు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డిసిసిబి అధ్యక్షులు స్వర్గీయ నల్లెల కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదని అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండకట్టడం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తిగా రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ యాత్రకు మద్ధతుగా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ జాతర నుండి గడప గడపకు కాంగ్రేస్ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో రెండు రోజులు ఇట్లా ప్రతి రోజు అన్ని గ్రామాలు పూర్తి చేస్తామని తెలిపారు. కాంగ్రేస్ పాలనలో వ్యవసాయాన్ని పండుగలా చూశారని ఆమె పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం పనికిరాని ఆంక్షలతో రైతులపై బిఆర్ఎస్ భారం మోపుతుందని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రేస్ పార్టీ పనిచేస్తుందని, లక్షల ఇందిరమ్మ ఇళ్లు, వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేశామని, ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకం తెచ్చామని, ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టింది కాంగ్రేస్ పార్టీ హయాలంలోనే అని సీతక్క వివరించారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీ కల్పిస్తామని, రైతులకు ఉచిత కరంటు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీ యింబర్స్‌మెంట్ తదితర పథకాలను అమలు చేసామని అన్నారు. కాంగ్రేస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు ఈ నెల 17 న చేపట్టే గడప గడపకు కాంగ్రేస్ ఇంటింటికి సీతక్క కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదిర్శ పైడాకుల అశోక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఎంపీపీలు విజయ రూప్ సింగ్, సువర్ణ పాక సరోజన, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడి భగవాన్ రెడ్డి, కన్నాయిగూడెం జడ్పీటీసీ నామ కరంచంద్ గాంధీ, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రామప్పను సందర్శించిన మారథన్ బృందం

**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జ్యోతిలకు స్వాగతం పలికిన వెంకటాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**



**వెంకటాపూర్, మార్చి 12, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రసిద్ధిగాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వరుడిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి-జ్యోతిల ఆధ్వర్యంలో హైదరాబాద్ మారథాన్ బృందం ఆదివారం దర్శించుకున్నారు. ఈ బృందానికి వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి స్వాగతం పలికారు. దేవాలయానికి చేరుకున్న వారికి ఆలయ పూజారులు స్వాగతించి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార ్యక్రమంలో గణపురం పీఏసీసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, ములుగు జిల్లా యూత్ నాయకులు చీకుర్తి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవేం రోడ్డు పనులో..?

**-హైవే మరమ్మత్తుల పేరుతో కోట్లు నాశనం**
**-తాడ్వాయి సమీపంలో ప్రమాదకరంగా రోడ్డు**
**-ఇటువైపు నుండే జిల్లా బాసులంతా వెళ్తున్నారే .. కానీ చూడరు**
**-రోడ్డు పని మనకెందుకులే అన్నట్లుగా ఆర్ అండ్ బీ**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండల కేంద్రానికి సమీపంలో గల ప్రధాన రహదారి ఏటూరునాగారం వైపు వెళ్ళే రోడ్డు పక్కనే ప్రమాదకరంగా కందకం ఏర్పడింది. భారీ వర్షాలకు వరద నీరు వచ్చి మట్టి అంతా కొట్టుకుపోయి కందకంగా మారింది. తాడ్వాయి సమీపంలోని హరిత హోటల్ దగ్గరే కందకం ప్రమాదకరంగా మారిన ప్రదేశం ఉంది. ఏటూరునాగారం ఐటిడిఏ సమావేశాలకు వెళ్తున్న ఐటిడిఏ పీవో అంకిత్ జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ,జిల్లా పోలీసు ఉన్నతాధికారి ఎస్పీ ఈ రోడ్డు గుండానే చూసుకుంటూనే వెళ్తుంటారు. కానీ ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేకపోలేదు. కాటి నడకన వెళ్ళే బాటసారులు వెళ్తుండగా .. ఇదే



రోడ్డుపై ఎదురుగా వస్తున్న వాహనాలు రావడంతో బాటసారులు అదుపు తప్పి రోడ్డు దిగితే కందకాల్లో పడి కాలు చేతులు విరాగాల్సిందే. లేకపోగా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా వాహనాలు వేగంగా వచ్చినట్లు అయితే అదుపు తప్పి ఆ కందకం లో పడి ప్రమాదాలు జరగాల్సి ఉంటుంది. రోడ్డు మరమ్మత్తుల కోసం గత ఏడాది కోట్లాది రూపాయలు మంజూరు చేశారు. జాతర వచ్చినప్పుడెల్లా ఏటూరు నాగారం నుండి పసరా వరకు ములుగు నుండి చిన్నబోయినపల్లి వరకు ప్రధాన జాతీయ రహదా రిని మరమ్మత్తులు చేస్తుంటారు. హైవే శాఖ అధికారులు ఈ కందకాన్ని పట్టించుకున్న దాఖ లాలు కనిపించలేదు. అంతేకాకుండా రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సైతం కందకాన్ని పూడ్చి మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకుని కందకాన్ని పూడ్చాలని కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఏటూర్‌నాగారం, మార్చి 12,ప్రభాతవార్త:**



స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందదర్భంగా ఎన్నో సంవత్సరాల తరువాత కలిసిన బాల్య మిత్రులు ఆత్మీయ పలకరింపులతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సందర్బంగా విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మంతరెడ్డి, సుద ర్శన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాజు, భిక్షపతి, రాంప్రసాద్, సత్యనారాణ, పూర్వ విద్యార్థులు ఎండి. ఖాజా పాషా, నాగరాజు, అబ్జల్, పెత్తీష్,యాదగిరి, పార్థసారథి, ముక్కెర భిక్షపతి, సుధాకర్, శ్రినాథ్,, శోభ,సుభ, మంజువాణి, సత్యవతి, రేణుక, మాధవి తదిరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్

**చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికం అవుతున్న నేపథ్యంలో అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి కారణం అవుతున్నాయి. ఈ క్రమంలో చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులతో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య బాదితున్ని పరామర్శించిన నాయకులు

**చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త**



మండలంలోని కోనాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంగల రాజ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫీ, వైస్ ఎంపిపి కందికృష్ణారెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డిలు, రాజకుమార్‌లను పరామర్శించారు.

## ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్న మిత్రుడికి సన్మానం

**ఏటూర్‌నాగారం, మార్చి 12,ప్రభాతవార్త:**



అటవీశాఖ, పస్ర రేంజ్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న చందా ఆదినారాయణను ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి నగదు పురస్కారం అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 1985-896 విద్యా సంవత్సరానికి చెందిన తన తోటి మిత్ర బృంధం ఆదినారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, జాస్తి శ్రీకాంత్,, సర్వ వెంకయ్య, బొల్సాని గౌరిశంకర్, నర్సింహాచారి, పతే మహ్మద్, తాడూరి రఘు, శ్రీనివాస్, కుమార స్వామి, సాంబయ్య, మల్లారెడ్డి, సురేష్, అశోక్ గౌడ్, వెంకటేశ్వర్లు, అజ్మత్ ఖాన్, గఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



రాయపర్తి, మార్చి 12, ప్రభాతవార్త

రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ టూ ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మినారాయణ, పార్టీ జిల్లా మహిళా నాయకులు కాంచనపల్లి వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ నవల, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటీసిలు బిల్లా సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, మండల యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వు కాశినాథం, పార్టీ సహాయ కార్యదర్శి ఝౌడిశెట్టి రామారావు, సర్పంచ్‌లు, నలామాష సారయ్య, కుక్కల భాస్కర్, బద్రునాయక్, ఎంపిటిసి గాడపెల్లి వెంకన్న, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజు, మచ్చ సత్యం, పోగులకొండ వేణు, ఐత కుమార్, ఎండీ మోహినోద్దిన్, ఉబ్బని సింహాద్రి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను నిర్వీర్యం చేస్తుంది



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు నిర్వీర్యం చేసిందని మోడి ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదని గోవా మాజీ పిసిసి అధ్యక్షులు గిరీష్ చోదాంకర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 57వ డివిజన్ గోకుల్‌నగర్ జంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల సందర్భంగా మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదు. డిమోనిటైజేషన్ అంటూ పెద్ద నోట్ల రద్దును చేసి నల్ల ధనాన్ని రూపు మాపి ఆ డబ్బు పేద ప్రజల ఖాతాల్లో జమ చేస్తానని చెప్పిన నరేంద్రమోడి పేద ప్రజల ఖాతాలో నగదు జమచేస్తానని చెప్పిన మోడీ మాటలు ఏమయ్యాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ ఆదాని అంబానీలకు కట్టబెట్టింది బిజెపి అన్నారు. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మేస్తున్నాయి. ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నాయన్నారు. యూపిఏ 2 ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేశారన్నారు. యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414 డిజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలకు అందుబాటులో ఉంది ఇప్పుడు చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా ప్రతి రోజు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య మానవులను నడ్డి విరిచిన ఘనత బిజెపి పార్టీదే అన్నారు.

**నాయిని మాట్లాడుతూ :** తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాదలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ చేసింది ఏమి లేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కిందన్నారు. ఈ ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్‌యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యఓఉరాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లలిత, బి.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బంధుగా తెలంగాణ ప్రభుత్వం: చీఫ్‌విప్



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవంలో భాగంగా తన క్యాంపు కార్యాలయంలో మహిళలకు సమాన కార్యక్రమం, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించడానికి వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందచేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు 10లక్షల మంది ఆడపిల్లల పెండ్లికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆర్థికంగా ఆదుకుంటూ, 10లక్షల మంది తల్లులకు కేసిఆర్ కిట్స్ అందించి ఆర్థికంగా ఆలంబననిస్తూ, ఆరోగ్యలక్ష్మి, అమ్మఒడి, వంటి పథకాలతో పాటు వితంతువులు, వృద్ధ మహిళలు, బీడీ కార్మికులు, ఒంటి మహిళలకు నెల నెలా సకాలంలో పెన్షన్లు అందచేస్తూ షీ టీమ్స్ ద్వారా రక్షణ కల్పిస్తూ ఇంకా అనేక పథకాలను అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం మహిళా బంధుగా మహిళా లోకం చేత ఆరణ పొందుతున్నదని అన్నారు. ఈ నెల 13న ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 8 రకాల వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణి చేస్తామన్నారు. ఈ కార్య క్రమాన్ని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క మహిళా వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. 14న పారిశ్రామిక రంగంలో మహిళలను ప్రోత్సహించడానికి కేయూలో ఆడిటోరియంలో విహబ్ వారి ఆధ్వర్యంలో వన్డే వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మహిళా కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, మార్చి 12, ప్రభాతవార్త



రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ తెలంగాణ స్టేట్ ఎడ్యూకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు జిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కుంచారపు హరినాథ్, ఎంపిటిసి నార్లపురం రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి. అష్రఫ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు ఆలయ ఉత్సవాలకు 50116 విరాళం

రాయపర్తి, మార్చి 12, ప్రభాతవార్త



మండలంలోని కొండూరు గ్రామంలోని చారిత్రక సిద్దేశ్వర స్వామి, ధ్వజస్థంభ బంగారు మైసమ్మ, జంట నాగుల పున:ప్రతిష్ట కుంభాభిషేక, రజతోత్సవ వేడుకలకు రాయపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పిఏసిఎస్ మాజీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి రూ.50116లు విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ కర్ర సరితా రవీందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి మేరకు ఆలయంలో జరిగే ఉత్సవాలకు విరాళం అందజేసేందుకు సోమవారం గ్రామానికి చేరుకున్న సుధీర్‌రెడ్డికి వేద పండితులు పరాశరం కిరణ్‌కుమార ఆచార్యులు, ఆరుట్ల రామకృష్ణ, ఆచార్య గ్రామ పెద్దలు కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శినం చేయించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ ఉత్సవ కమిటీ ప్రతినిధులకు డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వీరమనేని సత్యనారాయణరావు, కరిమేళ్ల సోమేశ్వరరావు, పులి సోమయ్య, వల్లపు వెంకన్న, నేరెల్లి రాములు, ఆవుల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కొత్తగూడెం టౌన్, మార్చి 12 - ప్రభాతవార్త:

మహిళా శిశు, సంక్షేమ విభాగం, ఐక్య తల్లిదండ్రుల సంఘం జిల్లా చైర్మన్ బోగ లక్ష్మీ అధ్యక్షతన వైస్ చైర్మన్ పూనెం పద్మ సారధ్యంలో పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ కొత్తగూడెం 2వ నంబర్ బస్తీ, బూడిదగడ్డలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, షీటీం ఎస్సై రమాదేవి, సేంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతి రత్నాకర్‌లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేముల బిక్షపతి, గుమలాపురం సత్యనారాయణ, సీతా విద్యాసాగర్, ఆర్.పద్మావతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆలీబాబా 40దొంగల పాలన నడుస్తుంది

**కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుని దేశం మీద పడింది**
**తెలంగాణ కార్ స్టీరింగ్ మజ్లిస్ చేతిలో నడుస్తుంది**
**రాష్ట్రంలో యే గల్లీలో చూసినా కెసిఆర్ గురించే చర్చ**
**ఈడీ కేసుకు బిజెపికి ఎలాంటి సంబంధం ఉండదు**
**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్**



వరంగల్ ప్రభాతవార్త మార్చి 12:

తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని కెసిఆర్‌ను జైలుకు పంపాలంటే ఒక బిజెపితోనే సాధ్యం అవుతుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి తరుణ్ చుగ్ అన్నారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన పార్లమెంట్ కోర్‌కమిటి సమావేశానికి తొలి సారిగా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ లిక్కర్ షాపులు పెంచుతూ రాష్ట్రాన్ని దోచుకుని లక్షల కోట్లు గడించాడని ఆయన కూతురు ఢిల్లీలో వందల కోట్ల లిక్కర్ స్కాంలో ఇరుక్కుని బిజెపిని దోషిగా చూపించాలనుకోవడం బిఆర్ఎస్‌కే సాధ్యం అవుతుందని అన్నారు. ఢిల్లీలోని ఫైవ్ స్టార్ త్రీ స్టార్ హోటల్స్‌లో మాఫియాతో చేతులు కలిపి అరాచకం సృష్టించాలని చూస్తున్నారని ఈడీ కేసునుండి ప్రజల దృష్టిని మరల్చాలని కెసిఆర్ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈడీకి బిజెపికి ఎలాంటి సంబంధం ఉండదని బిజెపి చట్టంలో జోక్యం చేసుకో బోదని చట్టంలో భాగంగా పని చేసేకుంటూ పోతుందని అన్నారు. తప్పు చేస్తే ఎవరికైనా ఒకే రకమైన శిక్ష ఉంటుందని అది కేసిఆర్ కూతురు అయినా సామాన్య ప్రజానీకం అయినా ఈడీ తన పని తాను చేసకుంటూ పోతుందని అన్నారు.

**తెలంగాణ ప్రజలు ఆలోచించాలి:**

సమారు దశాబ్ద కాలం క్రితం అవతరించిన బిఆర్ఎస్‌గా మారిని టిఆర్ఎస్ పార్టీ అనతి కాలంలోనే వంద కోట్లతో స్వంత హెలిక్యాప్టర్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిందంటే కెసిఆర్ అక్రమ సంపాదన ఎంతో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. మిగులు బడ్జెట్ కలిగిన ఏకైక రాష్ట్ర తెలంగాణ మాత్రమేనని గొప్పలు చెప్పిన కెసిఆర్ దేశంలోకెల్లా తెలంగాణ మాత్రమే అప్పుల పాలు అయిన ఏకైక రాష్ట్రంగా ఎలా మిగిలిందో ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రవేశ పెట్టిన ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఖచ్చితంగా దాగి ఉందని కుటుంబంలో అందరూ అందులో నిపునులేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం ఉంటే కెసిఆర్ కుటుంబ పాలన నుండి రాష్ట్రాన్ని భారతీయ జనతా పార్టీ విముక్తి చేస్తుందని, లేకుంటే రాష్ట్రం మాఫియా ముఠాలతో భూ కబ్జాలతో అక్రమాలతో నిండి పోతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుండేటి విజయ రామారావు, ఒంటేరు జయపాల్, కళ్లెం బాల్ రెడ్డి, రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్, మొలుగూరి బిక్షపతి, గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, పెసరు విజయ చందర్ రెడ్డి, వన్నాల శ్రీరాములు, ఏనుగుల రాకేశ్ రెడ్డి, చందుపట్ల కీర్తిరెడ్డి, కొండేటి శ్రీధర్, రావు పద్మారెడ్డి, కుసుమ సతీష్‌బాబు, వన్నాల వెంకట రమణ, గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఎరుకల రఘునాథ్ రెడ్డి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, భైరి శ్యాం సుంధర్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జీలు ప్రభారీలు అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు నాల్గొన్నారు.

# దొంగలు ఎక్కడ ఉన్నా దొంగలే..

**పార్టీ మారినా బుద్ధి మార్చుకోని వామపక్షాలు**
**నాడు ప్రభుత్వ భూములలని గుడిసెల నిర్మాణం**
**నేడు ప్రభుత్వం అండదండతో ప్రైవేట్ పరం**
**సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు**

వరంగల్ ప్రభాతవార్త మార్చి 12:

నాడు వామపక్షంలో ఉన్న సూత్రదారులే నేడు అధికార పార్టీ తీర్థం పుచ్చుకోగానే భూకబ్జా దారులుగా మారారని వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు అన్నారు. ఖిలా వరంగల్ మండలంలోని చింతల్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలంలో వామపక్షాలుగా ఉన్నప్పుడే గుడిసెలు వేయించి నేడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడంతో ఆదివారం స్థానిక ప్రజలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడెపు వెంకటేశ్ మాట్లాడుతూ మండలంలోని చింతల్ జాన్‌పాక ప్రాంతాలలో గల ప్రభుత్వ భూములు అసైండ్ భూములు చెరువు శిఖం భూములు సర్వే నంబర్ 462లో దాదాపు 24ఎకరాల ప్రభుత్వ భూములను ఒకప్పటి సిపిఎం నాయకులు ప్రస్తుతం అధికార పార్టీలో చేరి భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇకప్పుడు సిపిఎం నాయకులు ప్రభుత్వ భూములు అని పేదలకు గుడిసెల వేయించి ఇప్పుడు పార్టీ మార్చిన తర్వాత ప్రైవేట్ భూములుగా రికార్డులు మార్పించి గుత్తేదారులకు అప్పనంగా కట్ట బెట్టాలని చూస్తున్నారని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే ఎన్నికల సాక్షిగా చింతల్ డివిజన్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని చెప్పి అక్రమాలకు పాల్పడడం సిగ్గు చేటని అన్నారు. డివిజన్ కార్పోరేటర్ ప్రస్తుత డిప్యూటీ మేయర్ కబ్జాదారులకు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని పేదల గుడిసెల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్ తక్షణమే స్పందించి ప్రభుత్వ భూములను కాపాడి గుడిసెలు వేసుకున్న నిరుపేద ప్రజలకు పక్కా ఇండ్లు నిర్మించాలని లేకుంటే భూకబ్జాలో ఎమ్మెల్యేకు డిప్యూటి మేయర్‌కు వాటా ఉందని భావించాల్సి వస్తుందని హెచ్చరించారు.

**గ్రేటర్ వరంగల్ లోనే ఉన్నాం:**

చింతల్ ప్రాంతం గ్రేటర్ వరంగల్‌లోనే ఉన్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కనీస సౌకర్యాలు కూడా నోచుకోలేక పోతుందని అన్నారు. ఇప్పటికి చింతల్ ప్రజలకు ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక వైద్య కేంద్రం, ఒక ఓవర హెడ్ టాంక్, ఒక్క కమ్యూనిటీ హాల్ కూడా లేదని అన్నారు. గుంతల రోడ్లు, కబ్జాలకు గురైన మోరీలు, రోడ్లు, సరిగా లేని వీధి లైట్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంతా సమస్యలే కనిపిస్తాయని అన్నారు. చింతల్ ప్రాంత ప్రజలు అన్ని పన్నులు కార్పోరేషన్‌కే చెల్లిస్తున్నారని గ్రేటర్ వరంగల్‌లోపే ఉన్నారని వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు చేయాలని లేకుంటే ప్రజలతో కలిసి జిల్లా బిజెపి ఆధ్వర్యంలో కమీషనరేట్ ను ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు మధుసుధన్, దుస్సా శ్రీధర్, బంక రాజ్‌కుమార్, అంబటి అనిల్, కొండ మహేశ్, జోగు రాజేంద్ర ప్రసాద్, రమేశ్, చంద్రమోహన్, గొర్రె కోటి, రాజు, జోగు మధు కుమార్, వంగ సంపత్, కందకట్ల మల్లిఖార్జున్, క్రాంతి, కారపుడి రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## అన్నివర్గాలకు అనుకూలంగా టిడిపి పార్టీ ఉంటుంది

**విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పర్లపల్లి రవిందర్**



ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 12:

మండల కేంద్రంలో ఇంటింటా టిడిపి ప్రచార కార్యక్రమం మండల కోఆర్డినేటర్ మహ్మద్ నసుర్, ఎస్సీ రాష్ట్ర సెల్ నాయకులు నోరుపాక రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పర్లపల్లి రవిందర్, హుస్నాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్‌లు హజరై అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెల్లి టిడిపి కర పత్రాలు వితరణ చేసి ప్రచారం చేయాలని అన్ని వర్గాలకు అందేలా చేయాలని అన్నారు. టిడిపి రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన పక్కా ఇండ్లను, పెన్షన్లను ఉచిత విద్యుత్ రెండు రూపాయల కిలో బియ్యం అందజేసిన ఘనత టిడిపికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు చింతకింది సింగరయ్య, సారుపాక రాజు, సీనియర్ నాయకులు తోకల శ్రీనివాస్, కోమకుల శ్రీనివాస్, చిరంజీవి, జంపాల అర్జున్, గొడాశాల కుమార్, సంపత్ యాదవ్, కోడే అర్జున్, సంపత్, బొంకూరి అయిలయ్య, బందారి బాబు, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:

మహిళా శిశు, సంక్షేమ విభాగం, ఐక్య తల్లిదండ్రుల సంఘం జిల్లా చైర్మన్ భోగ లక్ష్మీ అధ్యక్షతన వైస్ చైర్మన్ పూనెం పద్మ సారధ్యంలో పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ కొత్తగూడెం 2వ నంబర్ బస్తీ, బూడిదగడ్డలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, షీటీం ఎస్సై రమాదేవి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతి రత్నాకర్‌లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేముల బిక్షపతి, గుమలాపురం సత్యనారాయణ, సీతా విద్యాసాగర్, ఆర్.పద్మావతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు రాములు, ఎల్.శ్రీనివాస్, మెందు రాజమల్లు, పి.వసంత్, ఆర్టీ మక్బద్, సీహెచ్ రవి, వాసంతి, మాధవీలత, ధనలక్ష్మీ, మంజుల, సరిత, సాయి గౌతమ్, మాలతి, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు బియ్యం పంపిణి



చెన్నారావుపేట, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని ఈర్యతండాకు చెందిన దర్మసోతు యకన్న సరోజన దంపతులకు దరంసోతు వీరేందర్- పావని వివాహానికి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కంది కృష్ణ చైతన్యరెడ్డి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని మండల నాయకులు మూడు రమేష్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య, యువసేన సభ్యులు గుగులోతు రాజునాయక్, రాజేందర్, వీరన్న, ధర్మసోతు సుమన్, రాథోడ్, లింగన్న, కుమార్, నరేష్, పాల్గొన్నారు.

# బండిసంజయ్ మహిళా లోకానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి



జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త : మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండిసంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్‌వీ జనగామ జిల్లా కోఆర్డినేటర్లు డాక్టర్ మేడారపు సుధాకర్, రావుల తిరుమల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి మహిళలపట్ల గౌరవం లేదని, జాతీయ స్థాయిలో మహిళల పక్షాన ఉద్యమాలు చేపడుతున్న కవితపై బీజేపీ జేబు సంస్థలైన ఈడీ కక్ష సాధింపుతో ఈడీని ఉసిగొలిపి అరెస్టు చేయాలని చూస్తున్నారని అయినా ధైర్యంగా ముందుకు వెళ్లివచ్చిందన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ లాగా తప్పించకుని తిరగట్లేదని అన్నారు. బండి సంజయ్ గుజరాత్ లీడర్ల చెప్పులు మోస్తూ తెలంగాణ పరువు తీస్తున్నాడని ఆయనను రాష్ట్రం నుంచి తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, తక్షణమే మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రొండ్ల ఉపేందర్‌రెడ్డి, బత్తిని సాగర్‌గౌడ్, పవన్‌కుమార్, సాయికృష్ణ పాల్గొన్నారు.

# ఏబీసీడి వర్గీకరణ సాధనకోసం పాదయాత్ర



పాలకుర్తి, మార్చి12 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేయకుండా ఇబ్బందులు పెడుతుందని ఏబీసీడీ వర్గీకరణ సాధించేందుకు పాదయాత్ర చేపట్టనున్నట్లు ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ పాదయాత్రలో భాగంగా శనివారం రాత్రి పాలకుర్తికి చేరుకుంది. ఆదివారం మండలకేంద్రంలోని దళిత కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిరహించారు. ఏబీసీడీ వర్గీకరణ సాధించేందుకు రాజధాని ముట్టడి చేపట్టినట్లు వారు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం లేదన్నారు. మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ నాయకులు రాజశేఖర్, ఎడవెల్లి సోమశేఖర్, చెరుపల్లి యాదగిరిస్వామి, జలగం నరేష్, గాదెపాకనాగన్న, చిదురాల ఎల్లయ్య, సోమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ఎన్ఎస్‌యుఐ యూత్‌నాయకుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన నాయకులు



బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త : హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన పూర్వ ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమ్మేళనంలో బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ ఎంపీటీసీ మహ్మద్ మసూద్‌తోపాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, మైనార్టీ నాయకులు నజీర్ పాల్గొన్నారు. డాక్టరన రవిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి నదీం జావేద్ రోహిత్ చౌదరి సీఎల్‌పీ నేత బట్టివిక్రమార్క, పీసీసీ వర్కింగన ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యలు పాల్గొని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు కష్టపడాలన్నారు. భవిష్యత్‌లో ఎన్ఎస్‌యుఐ యూత్‌కాంగ్రెస్‌లో పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు.

# బండిసంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



పాలకుర్తి, మార్చి12 ప్రభాతవార్త : తెలంగాణ మహిళలను కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్‌చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంజయ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకుని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్‌చేశారు. బీజేపీకి రాష్ట్రంలో రోజురోజుకు ఆదరణ తగ్గడం తట్టుకోలేక బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసున్నాడన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే బండిసంజయ్‌కి ఉన్న పని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడుపి. నవీన్‌కుమార్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాస రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, సర్పంచ్‌లు యాకాంత రావు, భాస్కర్‌రెడ్డి, నాయకులు ఎల్లయ్య, ధరావత్ యాకూబ్, రోఘవరావు, రంగయ్య, శ్రీనివాస్, మాధవి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం వాయిదా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : నేడు సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కమిషనర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ హైదరాబాద్ వారితో కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నందున నేడు జరగబోయే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తవలిపారు. వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చే వారందరూ సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయంకు రావద్దని ఆయన ఈసందర్భంగా కోరారు.

జనగామ వార్త

## ఏబీవీ హైస్కూల్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ (ఆంధ్ర భాషాభివర్ధిని ఎయిడెడ్) హైస్కూల్‌లో 1992-93 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఎంపీపీ మేకల కళింగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉంటేనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రాథమిక విద్య, బాల్యస్నేహితులను జీవితకాలం మరిచిపోలేమన్నారు. అనంతరం సమ్మేళన కార్యక్రమంలో ముప్పై ఏళ్ల తరువాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు వారి గతస్మృతులను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాఫర్‌గూడెంలో పీవీఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్ ప్రారంభం



రఘునాథపల్లి, మార్చి12 ప్రభాతవార్త : మండలంలోని జాఫర్‌గూడెం గ్రామపరిధిలో ఆదివారం నూతనంగా అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన పీవీఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌ను, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్దె వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యాధునిక టెక్నాలజీ ద్వారా నెలకొల్పబడిన పీవీఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్ యొక్క సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక లాభాలు పొందానలి ఆయన కోరారు. కార్యక్రమంలోజిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారజోడు రాంబాబు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ బెల్దే సతీష్, జనగామ కెనెరా బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారులు, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, పెండ్లి సత్తిరెడ్డి చెంచు రమేష్, కావటి భాస్కర్‌యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదల పాలిట వరం

**గార్ల, మార్చి12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల పాలిట వరంగా మారిందని పోచారం సర్పంచ్ భూక్య మోతిలాల్ అన్నారు. ధరఖాస్తులు చేసుకున్న లబిద్దారులకు ఇల్లందు శాసన సభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ ఆదేశాల మేరకు మంజూరైన సిఎం రిలీఫ్‌పండ్ చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాతపోచారం గ్రామానికి చెందిన అల్లం సావిత్రమ్మ కుటుంబానికి 32వేలు, అల్లం వెంకటేశ్వర్లు కుటుంబానికి 22వేలు సిఎం రిలీఫ్‌ఫండు నుండి మంజూరైన చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఆపద సమయాల్లో మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదుకుంటున్నారని, ఎంతో రుణపడి ఉంటామని కెసిఆర్‌కి, ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్,లకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగాల భాస్కర్‌రావు, గ్రామ కోఆప్షన్ సభ్యులు లింగాల ఉమేష్, సొసైటీ డైరక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు, గ్రాపెద్దలు మచ్చబాబు, అల్లంశ్రీను, అశోక్, తదితరులున్నారు.



# పోడుపై పొసగకేనా ...?







డిఎఫ్‌వోగా 2022 సెప్టెంబర్ 28న బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్‌ఎస్ అధికారి కిష్టగౌడ్‌ను పీసీసీఎఫ్‌కి రిపోర్టు చేయాలని పేర్కొంటూ సీఎస్ శాంతకుమారి నుండి ఉత్తర్వులు జారీ చేశారు. అటవీ శాఖలో సిన్సియర్ అధికారిగా, క్రమశిక్షణకు మారుపేరుగా, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే అధికారిగా పేరున్న కిష్టగౌడ్ అన్యాక్రాంతమైన వేల ఎకరాల అడవిని కబ్జాదారుల కోరల్లో నుండి స్వాధీనం చేసుకుని అటవీ శాఖకు అప్పగించిన ఘన చరిత్ర నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాలో ఉంది. హరితహారం కార్యక్రమంలో కిష్టగౌడ్ సేవలకు మెచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో ఉత్తమ హరితమిత్ర అవార్డు అందజేసి రూ.2లక్షల నగదును బహుమతిగా దక్కించుకున్నారు. ములుగు జిల్లాలో విధులలో చేరినప్పటి నుండి ఈ అటవీశాఖ అధికారి ప్రతి విషయంలో నిక్కచ్చిగా వ్యవహరిస్తుండటంతో జిల్లాలో ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు సైతం ఈ అధికారి తీరు మింగుడు పడడం లేదని వినికిడి. కిష్టగౌడ్ ఆకస్మిక బదిలీ వెనుక రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రకోణం కనిపిస్తుందని సమాచారం. ములుగు జిల్లా డీఎఫ్‌వోగా బాధ్యతలు తీసుకునే సమయానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూములకు పట్టాల వ్యవహారంలో పెద్ద ఎత్తున సాగుతుంది. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం సర్వే చేపట్టారు. అటవీ, రెవెన్యూ శాఖల వద్ద ఉన్న రికార్డులను పరిగణలోకి తీసుకుంటూ, వాస్తవికంగా పోడు సాగులో ఉన్న రైతుల వివరాలను నమోదు చేశారు. 2005 వరకు సాగులో ఉన్న పోడు భూముల వివరాలు కార్టోశాట్ శాటిలైట్ ఛాయాచిత్రాల ద్వారా ఎవరెవరు, ఎప్పటి నుండి సాగులో ఉన్నారనే విషయాలను పరిగణలోకి తీసుకుని తుది జాబితాను రూపొందించారు. కార్టోశాట్ శాటిలైట్ ఛాయా చిత్రాల ద్వారా అయితే 2799 మంది మాత్రమే పోడు భూమి హక్కు పత్రాలు పొందేందుకు అర్హులని సమాచారం. అయిలే ములుగు జిల్లా వ్యాప్తంగా పోడు భమ్రులకు వచ్చిన ధరఖాస్తులు వేల సంఖ్యలో ఉండడం వల్ల, రాబోయేది ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో అధికార పార్టీకి పోడు భూముల పట్టాల వ్యవహారంలో పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో నష్టం వాటిల్లే విధంగా ఉందని అంచనాతో ఉన్న ప్రజాప్రతినిధులు ఒత్తిడితో ఈ జాబితాను పెంచాలనే ఉద్దేశ్యంలో 2020 వరకు సాగులో ఉన్న వారిని జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. అనదికారికంగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం లబ్ధిదారుల సంఖ్య సుమారు 6700లకు పెరిగిందని జాబితాను జిల్లా స్థాయి కమిటీకి సిఫార్సు చేశారు. ఈ జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, డీఎఫ్ఎస్ఈ, ఐటీడీఏ పీవో సభ్యులుగా ఉన్నారు. 2005 చట్టం తరువాత సాగులో ఉన్నవారిని పోడు భూములకు పట్టాల ఎంపిక చేయడంపై డిఎఫ్‌వో కిష్టగౌడ్ అభ్యంతరం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా, చట్టానికి వ్యతిరేకంగా పోడు భూముల పట్టాల అర్హుల జాబితాను రూపొందించాలని పేర్కొంటూ తుది జాబితాపై ఆయన సంతకం చేసి ప్రభుత్వానికి సమర్పించడమే ఈ ఆకస్మిక బదిలీకి కారణమని తేటతెల్లమవుతుంది. విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా అంకితభావంతో పనిచేసిన డీఎఫ్‌వో రాజకీయ పెద్దలు, ప్రభుత్వ ఆగ్రహానికి గురైనట్లుగా తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో తాము నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయకుండా డీఎఫ్‌వో నిక్కచ్చిగా వ్యవహరించడంపై ప్రభుత్వం పెద్దలు తీవ్రంగా ఆయన వ్యవహార శైలీపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తుంది. దీన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలం అటవీశాఖ పరిధిలోకి వస్తుందని ఆయన ఉన్నతాధికారులకు నివేదించారని, ఈ విషయంపై రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదంగా మారి మల్ల గులాలు పడుతున్నారని, ప్రభుత్వం కేటాయింపు చేసినా డిఎఫ్ఓ అడ్డం పడటం ఏంటని అంటున్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే అధికారిపై ప్రభుత్వం బదిలీ వేటు వేయడంపై అటవీశాఖ ఉద్యోగుల్లో నిరసన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ములుగు డిఎఫ్ఓగా జయశంకర్ భూపాలపల్లి డిఎఫ్ఓ భూక్యా లావణ్యకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పోడు భూముల పట్టాల పంపిణీ విషయం ములుగు జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో డిఎఫ్ఓగా విధులు నిర్వర్తించే అధికారులకి కత్తి మీద సాములా మారనుందా అని రాజకీయంగా తలలు పండిన మేధావి వర్గం ఏం జరుగుతుందో వేచి చూడాలని అంటున్నారు. పోడు భూముల పట్టాల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 2020 వరకు కూడా వలస ఆదివాసీ గుర్తుకు నరికిన పోడు భూములు కూడా అడ్డదారిలో పట్టాలిప్పించాలని, విపరీతమైన రాజకీయ ఒత్తిడి ఉన్నాయని తెలుస్తుంది. రానున్న రోజుల్లో పోడు భూములకు పట్టాల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికలు వేళ కలిసొచ్చేనా .. లేదా .. అన్నది వేచి చూడాల్సిందే.

పాలకుర్తి వార్త

## దుర్గామాత ఆలయానికి విరాళం అందచేసిన ముక్కెర తిరుపతిరెడ్డి



**బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :** మండలంలోని మాన్‌సాన్‌పల్లి గ్రామంలో దుర్గామాత ఆలయానికి రూ.20వేలను బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, గ్రామ సర్పంచ్ పంజాల తార, శ్రీధర్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గీసా సందీప్, బూత్ అధ్యక్షులు మ్యాకల రమేష్, బాలకిషన్, సంతోష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం




**బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :** ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతకు అభినందనీయమని ఎస్ఐ సృజన్‌కుమార్, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని చౌరస్తాలో జిల్లా నారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రానికి వివిధ గ్రామాల నుంచి పలు పనులపై వచ్చే గ్రామస్తులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాగే దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛంద పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లానారయణ కుమారులు జిల్లా శ్రీనివాస్, వార్డుసభ్యుడు గోలి బుచ్చిరాజు, భరత్, వెంకటేష్, కైసర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న బీజేపీ నాయకులు



**బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :** బచ్చన్నపేట మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి నాయకులతో కలిసి దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జనగామ అసెంబ్లీ కన్వీనర్ ఈర్ల నవీన్‌కుమార్, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఎన్‌హెచ్ 163వ విస్తరణ పనులు

-కొరవడిన అధికారుల పర్యవేక్షణ

-త్రాగునీరు సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

-ప్రజల సమస్యను పట్టించుకోని అధికారులు



గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో జాతీయ రహదారి 163 రోడ్డు నిర్మాణం పనులను పటేల్ కాంస్ట్రక్షన్ ఆధ్వర్యంలో నత్త నడకన, నిర్లక్ష్యంగా చేస్తున్నారు. జాతీయ రహదారి 163 వెడల్పు పనులు మొదలుపెట్టి సంవత్సరం అయినా అసంపూర్తిగా పనులు జరిపిన కాంట్రాక్టర్ తీరుతో సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కనీసం వారి సమస్యలు కూడా పట్టించుకునే నాధుడు లేడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నుంచి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా నత్త నడకన నాసిరకంగా చేపడుతున్న పనులపై ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు నోరు మెదపకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ఉన్నత విద్యావంతులు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారి వెడల్పు చేసే పనులలో మిషన్ భగీరథ పైప్ లైన్లు ధ్వంసం అయ్యాయి. గత మూడు నెలల నుంచి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ 7, 8 వార్డులలో ప్రజలకు త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని ట్యాంకర్ ద్వారా సప్లై చేస్తామని హామీ ఇచ్చారని, నేటి వరకు ఎలాంటి త్రాగునీరు సరఫరా చెయ్యలేదని మహిళలు కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 7, 8వ వార్డులో త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామ సభలో తాగునీరు గురించి గ్రామసభ తీర్మానం జరిగిన గ్రామపంచాయతీ పాలకులు తాగునీరు ప్రజలకు అందించే ప్రయత్నం దిశగా అడుగులు పడకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతూ తమ సమస్య పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారుల తీరును హాస్యించుకుంటున్నారు. మండుతున్న ఎండలతో తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన రోడ్డు వెల్పులో భాగంగా మట్టి తీసి కంకర పోసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. ఈ చర్యతో సమీప ప్రాంతాల ప్రజలు ఇంటి నుండి బయకు రాకపోకలు సాగించడానికి సరియైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతు రాత్రి వేళలో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా నిద్ర మేలుక్కోని సంబంధిత శాఖ అధికారులు చిత్తశుద్ధితో రోడ్డు నిర్మాణ పనులు సజావుగా సాగేల చర్యలు తీసుకోని, ప్రజలకు తాగునీరు సమస్య తక్షణమే పరిష్కారం దిశగా అడుగులు వేయాని ప్రజలంతా జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్యను, ఎన్‌హెచ్ అధికారులను, గ్రామపంచాయతీ అధికారులను వేడుకుంటున్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పలు వివాహాది శుభకార్యక్రమాలకు హాజరైన ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్ ప్రభాతవార్త:



ఆదివారం ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన తుపాకుల ప్రభాకర్ కుమారుడి రిసెప్షన్ కాషిం దేవిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ బబార్ కుమారుడి రిసెప్షన్‌కు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ములుగు ఎంపీటీసీ, మవరపు తిరుపతిరెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి.ఆజ్జు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దేవరనేని నేపాల్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఔరా .... అనిపించిన ఓంకార్ మిత్రబృందం

-మిత్రుని కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక బాసట

-వాట్సాప్ గ్రూపుగా ఏర్పాడి రూ.2,07,000ల విరాళాలు సేకరణ

-మిత్రుడు కుమారుడి పేరున డిపాజిట్ చేసిన మిత్రబృందం

-బాలుడి చదువుకు పాఠశాల కరస్పాండెర్ స్టీఫెన్ రెడ్డి ప్రొద్బలం



గోవిందరావుపేట ప్రభాతవార్త:

అకాల మరణం పొందిన మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక బాసటగా నిలిచి భావితరాలకు స్పూర్తిగా నిలిచారు. ఆదివారం మండల సమీపంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఓంకార్ ఇటీవల అకాల మరణం పొందాడు. ఓంకార్ మరణాన్ని మిత్రులు, గ్రామస్తులు తట్టుకోలేక పోయారు. మిత్రుని కుటుంబానికి ఎలాగైనా ఆర్థిక భరోసా కల్పించాలని లక్ష్యంతో ఒక వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసి విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు రూ.2,07,000 సేకరించి మండలంలో మిత్రుని కుటుంబానికి ఆదుకున్న తోటి మిత్రుల సేవాగుణం ఔరా అనిపించారు. గ్రూపులో ఉన్న సభ్యులందరినీ విరాళాలు అందించిన వారు అందించని వారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా త్యాగ గుణానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మొత్తాన్ని ఓంకార్ కొడుకు పేరున డిపాజిట్ చేసి డిపాజిట్ బాండును కుటుంబానికి అందించనున్నట్లు తెలిపారు. ఇది ఒక గొప్ప పని అని ముందు తరాలకు స్పూర్తిగా నిలిచారని పెద్దలు అభినందించారు. అంతేకాదు మృతుడు ఓంకార్ కుమారుడు మండలంలోని పసర గ్రామంలో సెయింట్ మేరీస్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ పాఠశాల కరస్పాండెర్ స్టీఫెన్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి విద్యార్థి చదువు బాధ్యతలను తానే భరిస్తానని అతిపెద్ద భరోసా కల్పించారు. తన పాఠశాలలో మొదట ఐదవ తరగతి పూర్తయ్యే వరకు ఎలాంటి ఫీజులు తీసుకోనని ఉచితంగా విద్యాబోధన అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ తరువాత కూడా కుటుంబ ఆర్థిక పరిస్థితులను పరిశీలించి పైచదువులకు కూడా సహకరిస్తానని అన్నారు. స్టీఫెన్ రెడ్డి ఔదార్యాన్ని కొత్తూరు గ్రామస్తులతోపాటు మండలంలోని పసర గ్రామస్తులు కూడా కొనియాడారు. సంపాదన ముఖ్యం కాదని, త్యాగమే గొప్పదని నిరూపించారని, మరో మారు ధన్యవాదాలు తెలిపారు.

## హరి హర నామ స్మరణతో మారుమ్రోగిన హరిహర క్షేత్రం

గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండల కేంద్రంలో పరాశక్తి ట్రస్ట్ పిఎంకే గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం హరిహర క్షేత్రం హరిహర నామంతో మారుమ్రోగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం మధ్య హరిహర క్షేత్రం ప్రజల ఆకాంక్ష నెరవేరింది. తెల్లవారుజాము నుండి వేదమంత్రో పచ్చరణల మధ్య హరిహర తదితరాది విగ్రహావిష్కరణ, ధ్వజస్థంభారోహణ కార్యక్రమాలను మేళ తాళాలతో క్రేన్ల సహాయంతో ఆవిష్కరించారు. మండలం మొత్తం మండల కేంద్రంలోని హరిహర క్షేత్రంలో దర్శనం అయ్యారు. పదివేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏ లోటు లేకుండా సకల సౌకర్యాలతో పూర్తి చేశారు. నా భూతో న భవిష్యత్తు అన్నట్టుగా విగ్రహావిష్కరణ, ధ్వజస్తంభరోహణ కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి ఇల్లు చుట్టాలతో, బంధువులతో కిక్కిరిసిపోయింది. బంధువులు చుట్టాల రాకతో వస్త్రాల విక్రయ దుకాణాలు సందడి చేశాయి. ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సీతక్క, టిఆర్ఎస్ పార్టీ తరపున జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందనాయక్, ఎంపీపీ శ్రీనివాసరెడ్డిలు హాజరై వీక్షించారు. అనంతరం వేద పండితుల దీవెనలను అందుకున్నారు. గోవిందరావుపేట మండలం నుండే కాకుండా సమీప మండలాల నుండి, తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుండి వీఐపీలు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధులగా హాజరై, భారీ విరాళాలు అందించి, కార్యక్రమాన్ని జయప్రదంగా ముగించారు.



# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

గార్ల, మార్చి12 ప్రభాతవార్త:

గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రం నుండి వయా పూమ్యతండా శేరిపురం గ్రామాల మీదుగా సీతంపేట వరకు మంజూరైన 3కోట్ల 13లక్షల రూపాయల నిధులతో బీటిరోడ్డు నిర్మాణ పనులను ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ సూచనల మేరకు ఆదివారం వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు బీటిరోడ్డు సక్రమంగా లేకపోవడంతో గ్రామాల ప్రజలు, వాహనదారులు అనేక అవస్థలు పడుతుండగా ఎమ్మెల్యే హరిప్రియనాయక్ కృషితో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్లు, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నాణ్యత ప్రమాణాలతో పదికాలాలపాటు ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరితంగా పూర్తి చేసి ఉపయోగంలోకి తేవాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మండల అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, సర్పంచుల సంఘం మండల అద్యక్షులు భూక్య మోతిలాల్, శేరిపురం సర్పంచు ధరావత్ సక్రు, పార్టిపట్టణ అద్యక్ష, కార్యదర్శులు గాజుల గణేష్, ఇస్లావత్‌రావూజీ, అర్గనైజింగ్ సెక్రటరీ మాళోత్ సురేష్, పాల్గొన్నారు.

## వార్షిక అకౌంట్స్‌పై అవగాహన నిర్వహణ



ఇల్లెందు, (ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీవోపి క్లబ్‌లో ఆదివారం 2022-23 ఆర్థిక సంవత్సర అకౌంట్స్ పై ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీఎం (ఎఫ్అండ్ఏ) బి.రాంచందర్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా క్లోజర్ ఆఫ్ అకౌంట్స్ భాగముగా గనులు, విభాగాలు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సర క్లోజర్ ఆఫ్ అకౌంట్స్ పై అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకరరావు, ఏజీఎం (ఐడీ) గిరిధరరావు, డీజీఎంలు విజయభాస్కర్, విజయ్‌శేఖర్‌బాబుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆనంద్ నోటరీ పదవీ కాలాన్ని పెంచడం పట్ల హర్షం

ఇల్లెందు, (ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణానికి చెందిన న్యాయవాది దంతాల ఆనంద్ నోటరీ పదవీ కాలాన్ని పొడగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మున్నూరుకాపు సంఘం నాయకులు మిరియాల చంద్రమోహన్, పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు పింగళి నరేష్, నాయకులు పగడాల చందు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, పలువురు ఉపాధ్యాయులు, వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రథమంగా 2007లో నోటరీ బాధ్యతలు తీసుకున్న ఆనంద్ పదవీ కాలాన్ని మరోఐదు సంవత్సరాలు పొడగిస్తూ కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్ న్యూ ఢిల్లీ నుంచి ఉత్తర్వులు ఆయనకు అందాయి.

## పాత్రికేయుడికి నిత్యావసర వస్తువుల అందజేత



ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతున్న వార్త దినపత్రిక పాత్రికేయుడు భాస్కర్‌రావును సీటీటైమ్స్ జిల్లా బ్యూరో, సీనియర్ పాత్రికేయుడు పెద్ద బోయిన రవిందర్ యాదవ్, సీనియర్ పాత్రికేయుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ఆదివారం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. ఏమాత్రం అధైర్యపడవద్దని అందరం అండగా ఉంటామని భరోసానిచ్చారు. పాత్రికేయులుగా అందరం ఒకరికి ఒకరు తోడ్పాటునందించుకోవాలని, ప్రతి ఒక్క పాత్రికేయుడు తోటి పాత్రికేయుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నట్లు తెలిపారు. అంతే కాకుండా రవిందర్ యాదవ్ తమ వంతుగా నిత్యావసర సరుకులను అందజేశారు.

## గడప గడపకు ఏనుగు గుర్తు కార్యక్రమం



అశ్వారావుపేట రూరల్, మార్చి 12 (ప్రభాతవార్త:

బహుజన సమాజ్ వాజీ పార్టీ(బిఎస్పీ) గుర్తు అయిన ఏనుగు గుర్తును గడప గడపకు పరిచయం చేస్తూ నాయకులు ప్రచారం చేశారు. ఆదివారం పేరాయిగూడెం మోడల్ కాలనీలో దాదాపు 300ల కుటుంబాలకు జిల్లా అధ్యక్షులు మడకం ప్రసాద్ దొర, సంగం దుర్గారావులు ప్రచారం చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏనుగు గుర్తును ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లమండల పెంటయ్య, రాయల పోలయ్య, వినోద్, చక్రపాణి, సురేష్, సుహాసిని, ప్రకాష్, నాగుల్‌మీర పాల్గొన్నారు.

## ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### -డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



కురవి,మార్చి12,(ప్రభాతవార్త:

జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు తుడుం ప్రశాంత్ అకాల మరణం ఎంతో బాధగా ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నేరడగ్రామంలో జరిగిన సంతాపసభలో ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత్ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని పెర్కొన్నారు. అనంతరం సీపీయం రాష్ట్రకమిటీ సభ్యులు తప్పెట్ల సైలాబ్‌బాబు మాట్లడుతూ.. ప్రశాంత్ తుదిశ్వాస వరకు కమ్యునిస్టు సభ్యునిగా పీడిత ప్రజల పక్షాన నిరంతరంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగం ఉప్పలయ్య, కోటయ్య,షేక్ మల్సూర్,కడెం సత్యం, వెంకన్న,పిచ్చిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,రవి,సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, దైద భద్రయ్య,పొలెపాక వెంకన్న,గంగుల శ్రీనివాస్, సత్యమూర్తి, ఎల్లయ్య, రజియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మరణంపై విచారణ చేపట్టాలి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి12,(ప్రభాతవార్త:

గిరిజన వైద్య విద్యార్థి దారావత్ ప్రీతినాయక్ మరణంపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని సేవాలాల్‌సేన జాతీయకోర్ కమిటీ సభ్యుడు ధరావత్ మోతీలాల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రీతినాయక్ తల్లిదండ్రులు కోరిన విధంగా విచారణ చేపట్టాలని అదేవిధంగా కేఎంసి హెచ్‌వోడి,ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి సామాజిక వర్గానికి ఒకన్యాయం, గిరిజనులకు ఒక న్యాయమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్రకార్యదర్శి వెంకన్ననాయక్, మానుకోట జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్, దామునాయక్,రాందాస్‌నాయక్, రాంచంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాలు అందేదెప్పుడో..?

### - ఉపాధ్యాయ సంఘాల ప్రశ్న

ఇల్లెందు, (ప్రభాతవార్త :

ఉద్యోగుల ఉపాధ్యాయుల వేతనాలను ప్రతి నెల ఒకటిన చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లెందులో మండల శాఖ అధ్యక్షుడు ఎ.రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

మార్చి నెల 12వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు ఉద్యోగుల వేతనాలు అందలేదని అన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పిన ప్రభుత్వం నేడు అలా లేదన్నారు. సకాలంలో వేతనాలు అందక ఉద్యోగులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కుబేర్‌లో పెండింగ్ ఉన్న బిల్లులు డీఏ, పీఆర్‌సీ ఎరియర్స్, జీపీఎఫ్, ఎస్ఎల్, మెడికల్ మొదలైన బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని, ఈ సమస్యల గురించి గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేది ఉద్యోగులేనని తెలిపారు. బంగారు తెలంగాణలో ఉద్యోగుల వేతలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం సహృదయంతో ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని వేతనాలను సకాలంలో చెల్లించాలని, పెండింగ్ బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కె.అన్నపూర్ణ, కె.శేషగిరి, బి.పాపారావు, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్ల అంటే సృష్టికి ప్రతిరూపం



మహబూబాబాద్‌రూరల్,మార్చి12,(ప్రభాతవార్త:

సమాజంలో ఆడపిల్ల అంటే అమ్మరూపంలో ఈ సృష్టికే ప్రతిరూపం అని సర్పంచ్ సంద వీరన్న అన్నారు. ఆదివారం కంబాలపల్లి గ్రామంలో గ్రూప్-4 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మహిళా విద్యార్థినులకు సేవ్ ది గర్ల్‌చైల్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలోని హైద్రాబాద్ చంచల్‌గూడ సెంట్రల్‌జైల్ ఎస్పీ నవాబ్ శివకుమార్‌గౌడ్ సహకారంతో పంపిణీ చేశారు. మెరుగైన సమాజం కోసం ఆడపిల్లలను గౌరవించడమే కాకుండా వారిని కంటికిరెప్పలా కాపాడుకోవాలని మహిళల పట్ల మన చెడు ఆలోచనలు మారాలని ఆడపిల్లలు విద్యపట్ల నిర్లక్ష్యం చూపకుండా పట్టుదలతో చదివి భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్నాంది రామయ్య, బిర్రు వెంకటనారాయణ, అలువాల యాదగిరి, బ్రహ్మచారి,ఎండి అజారుద్దీన్, రోజా, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



కురవి(సీరోలు),మార్చి12,(ప్రభాతవార్త:

ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలోని తన నివాసంలో సీరోలు మండలం బూర్గుచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బడితండాకు చెందిన వాంకుడోతు సాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోతు పరుశురామ్, నాయకులు గుగులోతు రవినాయక్, నరేష్,వెంకన్న తదితరులు ఉన్నారు.

## సమస్యల వలయంలో డబుల్‌బెడ్‌రూంలు

### -నీళ్లు,విద్యుత్ లేక ప్రజల అవస్థలు



కురవి,మార్చి12,(ప్రభాతవార్త:

ప్రజలకు ప్రభుత్వం ఆగమేఘాలమీద డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చి సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సీపీఐ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డబుల్‌బెడ్‌రూం ఇచ్చినప్పటికీ అందులో త్రాగునీరు, విద్యుత్ ఇతర సౌకర్యాలు లేక సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఒక డబుల్‌బెడ్‌రూం ఇళ్లను రెండు కుటుంబాలకు కేటాయించడం ఆశ్చర్యం వేస్తుందన్నారు. అధికారులు తక్షణమే ఏర్పాట్లను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లాకార్యవర్గ సభ్యుడు పాగుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవాభావం కలిగి ఉండాలి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త



సమాజంలో ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారమే లక్ష్యంగా కాకుండా సేవాభావం, పనిచేసే లక్షణాలు ఉన్న సామాజికవర్గం అని రాష్ట్ర పంచా టయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్లో వాసవిక్లబ్, వాసవి వనితాక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణా స్వీకార మహోత్సవానికి హాజరైన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధనికవర్గంగా ఉన్న వారు వివిధ సేవా కార్యక్రమాల్లో ఉంటూ, సమాజంలో తమకంటూ ఒక మంచి గుర్తింపు పొందు తున్నారని తెలిపారు. అనంతరం నూతన వాసవిక్లబ్ నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షునిగా వజ్జినపల్లి అనిల్, వాసవివనితక్లబ్ అధ్యక్షురాలిగా వజ్జినపల్లి దీపలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్‌నెషన్‌ల కార్యదర్శి రామకృష్ణ, జిల్లా ఇంచార్జ్ పొద్దుటూరి గౌరీశంకర్, ప్రధాన కార్యదర్శి చిదిరాల నవీన్‌కుమార్, కోశాధికారి చిదిరాల మహేష్, ప్రధాన కార్యదర్శిగా చిదిర నీలమ్మ, కోశాధికారి చిదిరాల గీతలు ఎన్నికయ్యారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోరా..? : సిపిఎం

నెల్లికుదురు, మార్చి 12, ప్రభాతవార్త



మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో ప్రభుత్వ భూములు వందలాధి ఎకరాలు ఉన్నాయని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టిం చుకోరా..? అని సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లా డుతూ....మండలంలోని కోట్లాది రూపాయల విలువైన భూములను భూఆక్రమణ దారులు దొడ్డిదారిన స్వాధీనం చేసుకుని, అన్యాక్రాంతం చేస్తున్న అధికారులు చూసిచూడనట్లు పట్టించు కోవడం లేదని విమర్శించారు. ఇండ్లులేని అనేక మంది పేదవారు ఉన్నప్పటికి ప్రభుత్వం వారికి ఇండ్లస్థలాలు ఇవ్వకుండా, భూ ఆక్రమణ దారులకు మాత్రం ఇటు అధికారులు, అటు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తక్షణమే ప్రభుత్వ భూములు,లావాణి పట్టా భూములను గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని,లేని యేడల ప్రభుత్వంపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహించి ఆందోళన చేస్తామన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగి ఆత్మహత్య

తొర్రూరు రూరల్,మార్చి 12, ప్రభాతవార్త



డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విదులు నిర్వహిస్తున్న గార్లపాటి మహేందర్‌రెడ్డి(55) బస్సులో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఆదివారం తొర్రూరు ఆర్టీసీ డిపోలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందని గార్లపాటి మహేందర్‌రెడ్డి ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విదులు నిర్వర్తి స్తున్నాడు. మృతుడు మహేందర్‌రెడ్డి పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తన ఆరోగ్యం బాగాలేదని ఈ నెల 9నుండి 12 వరకు విదులకు సెలవుపెట్టాడు. ఆదివారం విదుల్లో చేరి ఆర్టీసీ బస్సులో తన వద్ద కండువాతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. కాగ విషయం తెలుసుకున్న ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బందితో కలసి సంఘటనాస్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యులు ఎవరుకూడా పిర్యాదు చేయలేదని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతునికి బార్య అరుణ,కుమారులు విక్రమ్,వినయ్‌లు ఉన్నారు.

## ఘనంగా బాబా 28వ వార్షికోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 ప్రభాతవార్త



పట్టణంలోని షిర్డి సాయిబాబా మందిరంనందు బాబా 28వ వార్షి కోత్స వం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఉదయం కాకడ హారతి, బాబా రుద్ర నమక చమకములు, పంచా మృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం అలంకరణ, మంత్రపుష్ప నీరాజనం, గులాబీ, చామంతి పూలతో పుష్పార్చన నిర్వహించారు. ఈ పూజా కార ్యక్రమం దేవాలయ అర ్చకులు హనుమకుమార్‌శాస్రి_ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. దేవాలయ అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, కార్యనిర ్వహణ అధికారి ఒరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తొడుపు నూరు శేఖర్, సహాయ కార్యదర్శి ఆకుల రాము, ఊరె వెంకయ్య, గజ్జి ప్రభాకర్, నోముల సీతారామయ్య, వంకాయల లింగయ్య, కోటా నాగేశ్వరరావు, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఇందిర, కళావతి, కామేశ్వరి, సుజాత తదితరులు పాల్గొనా ్నరు.

### కాటంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, మార్చి 12 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం తన జన్మదినం సందర ్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశంను ఆదివారం నకిరేకల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తెలుసుకున్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మదగ్ధం

తొర్రూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త



ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మహిళా నాయకులు తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో బండిసంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్‌రెడ్డి, నలమాస ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు అంకుస్, సొసైటీ చైర్మన్ పసుమర్తి శాంత, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎస్‌కె రేష్మ, యశోద, వార్డు కౌన్సిలర్ దూర్వాటి సంగీత, కర్నె నాగజ్యోతి, సర్పంచ్ బానోత్ యాకమ్మ,ఎంపిటిసి పల్లె దేవమ్మ,పూలమ్మ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీలోని పద్మశాలీ కాలనీలో చేనేత కార్మికుల సమస్యలను అడిగి కార్మికులందరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెటి రియల్ వాటి వివరాలను మగ్గం నడిపి చీరలు నేయడానికి కావాల్సిన సరుకుల గురించి ఆదివారం నాడు కార్మికుల దగ్గరికి వెళ్లి వారి వివరాలను తెలుసుకోవడం జరిగిందని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. చేనేత కార్మికులకు దళిత బంధు లాగా కార్మిక బంధు ఇవ్వాలని చేనేత కార్మికులు సొంత ఇల్లు లేక అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారుని ఆత్మహత్యలు చేసుకోవల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చేనేత కార్మికులందరికి ఇల్లు నిర్మించుకోడానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి నేసిన వస్త్రాలను నేరుగా కొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట దుస్స రాంమూర్తి, సోమయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

తొర్రూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చిన నాటినుండి గ్రామాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సహకారంతో జరుగుతుందని జిల్లా ప్రజాపరిషత్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్టె గ్రామంలో సీసీరోడ్డు పనులకు సర్పంచ్ పోసాని పుష్పలీలసంతోష్‌తో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో నిధులు కేటాయించడం జరుగుతుందని ఆ దిశగా ప్రతి గ్రామాన్ని దశలవారిగా అభివృద్ధి చేస్తామని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, ఉపసర్పంచ్ డీకొండ యాక య్య, వార్డు సభ్యులు రజిత,రాధిక,పుష్పలీల, శంకర్, రవి,రా ములు,యాకయ్య,గ్రామపార్టీ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల పేరుతో ప్రజలను మోసం

దంతాలపల్లి,మార్చి12,ప్రభాతవార్త



2వ సారి అధికారంలోకి వచ్చి సుమారు 9సంవత్సరాలు కావోస్తున్నా డబుల్‌బెడ్‌రూం ఇండ్లపేరుతో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బహుజ సమాజ్‌వాదిపార్టీ జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు అన్నారు. ఆదివారం మండలంలోని వేముపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు తక్షణమే అమలు చేయాలని, ఇప్పటికి కొన్ని గ్రామాలకు ప్రభుత్వం పరిమితం చేసి నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్ముడెల్లి బాబు, కొండ యశ్వంత్, చింతకిందవెంకన్న,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఇంటి పన్నులు చెల్లించండి

తొర్రూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త

దుకాణదారులు, ఇంటి యజమానులు లైసెన్స్ పీజులతోపాటు ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. లైసెన్స్ ఫీజులను మీసేవా ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించాలని, లేనియెడల దుకాణాలను సీజ్‌చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ సిబ్బంది మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు వారికి సహకరించాలని ఇంటి యజమానులను కోరారు.




# యాదవసంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం

కేసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి యాదవసంఘం ఆధ్వర్యంలో కేసముద్రం మేజర్ పంచాయతి సర్పంచ్ భట్టు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ జన్మదినం పురస్కరించుకొని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసినన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన అటవీశాఖ కొత్తగూడెం ఏసిఎఫ్ ఏసల్ల అప్పయ్య ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఈ ప్రాంతం నుండి చురుకైన పాత్రను పోషించిన శ్రీనివాస్ అభినందనీయుడన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందదరకరమైన విశయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసల్ల బీరయ్య, ఆవుల కట్టయ్య, ఆవుల



ఐలయ్య, ఏర్పుల వెంకన్న, ఏర్పుల మహేందర్, ఏర్పుల కృష్ణ, ఏసల్ల సత్యనారాయణ, ఏసల్ల చిన్నరాజు, బట్టు మురళి పాల్గొన్నారు.

# కేటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పార్టీ పగ్గాలు చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి సంజయ్ తెలంగాణ యాసలో మాట్లాడిన భాషను మహిళను కించపరిచే విధంగా ఉందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ నాయకులు ఈడీ ఆరోపణల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం రోజున వివేకానంద విగ్రహం వద్ద కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసులకు బిజెపి శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడిన బిజెపి నాయకులు రాష్ట్రంలో రాజకీయంగా ఎదుగుతున్న బిజెపి పార్టీని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్లో సెంటిమెంట్ ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజక్షన్ వికటించి చిన్నారి మృతి

కేసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త

ఇంజక్షన్ వికటించి మూడు నెలల పసికందు మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలంలోని రంగాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వీరన్న, లక్ష్మి దంపతుల మూడు నెలల బాబుకు జ్వరం రావడంతో గ్రామంలోని ఓ ఆర్ఎంపి వైద్యుడికి చూపించారు. ఆ వైద్యుడు చేసిన ఇంజక్షన్ వికటించి బాబు అస్వస్థతకు గురికావడంతో వెంటనే మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో బాలుడు మృతి చెందినట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు.

## పురుగులమందు తాగి మృతి

గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన బూర్క సాంబయ్య (35) పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వ్యవసాయకూలీ సాంబయ్య శనివారం రాత్రి ఇంట్లో గొడవ పడి బయటకు వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు అతని కొరకు గ్రామంలో గాలించారు. ఆదివారం ఉదయం ఓ రైతు వ్యవసాయభూమిలోని గడ్డివాము వద్ద సాంబయ్యను కుటుంబ సభ్యులు గుర్తించారు. అయితే సాంబయ్య పురుగుల మందు తాగడంతో వెంటనే అతడిని గూడూరు సిహెచ్‌సికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కాగా తన భర్త సాంబయ్యకు కొన్ని రోజులుగా కూలి పనులు దొరకక పోవడంతో కుటుంబ పోషణ గురించి బాధపడుతూ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య శిరోమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాంబయ్య ఆత్మహత్య సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

గూడూరు, మార్చి 12, ప్రభాతవార్త

మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల క్రింద ఆర్థికసాయం మంజూరైన లబ్ధిదారులకు ఈనెల 13న చెక్కుల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించే సభలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా ఈ చెక్కులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా బిఆర్ఎస్‌పార్టీ సభ్యత్వ బీమా చెక్కులను కూడా పంపిణి చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002లో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఇందులో పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అనంతరం సర్పంచ్ సరిత నవీన్‌రావు, ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బచావో నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గజ్జెల రాజు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన విషయంలో అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి దేశ రాజధాని ఢిల్లీ వేదికగా వామపక్షాలు నిర్వహించిన భారత్ బచావో నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరిని ఎండగడుతూ ఆ ప్రభుత్వాలను గద్దె దింపే వరకు విశ్రమించవద్దని తెలిపారని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన రాజును పలువురు ప్రశంసించారు.

## రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ సారయ్య

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారిని ఆదివారం ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్టు

కేసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త



కేసముద్రం మండలంలోని పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 13న టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు పెనుగొండ వికాస పరిషత్ గౌరవ సలహాదారు కాకి సంజీవ తెలిపారు. వచ్చే నెలలోనే ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులను ఆ దిశగా సిద్ధం చేసే ప్రయత్నంలో భాగంగా తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్టు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు మూడు స్థాయిల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా తమ సంస్థను నెలకొల్పడం జరిగిందని, భవిశ్యత్తులో పెనుగొండ వికాసం కొరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంజీవ తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో బీజేపీ నాయకులు ప్రకాష్, సాయి, శివల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని బిజెపి యువ నేతలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సందవేణి రాజు యాదవ్, అమరగుండ రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులుగౌడ్, పద్మ గజబీంకార్ సంతోష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మంచికట్ల ప్రసాద్, బొద్దుల వికాస్, గాజుల సురేష్, శివ, సాగర్, రామ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన

– టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆవునూరి దయాకర్‌రావు

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆవునూరి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వమైన స్పందన లభిస్తుందన్నారు. ఈ నెల 17న మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కదారి రామ్‌రెడ్డి, తీగల శేఖర్‌గౌడ్, గ్యాధ సత్తయ్య, పయ్యావుల లక్ష్మణ్, పంజా బాలరాజు, కదారి లక్ష్మి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, సత్తవ్వ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటి

– ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :

మహిళల సంక్షేమానికి, మహిళలకు చట్ట సభల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎంపీపీ పడగల మానస అన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పడగల మానస, సర్పంచ్ బొబ్బల మంజుల మల్లేశం యాదవ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

● మహిళల శక్తి మహోన్నత శక్తి, ధృడ సంకల్పం ● ఆధిపరాశక్తి, ఏదైనా అనుకుంటే సాధించి తీరుతారు ● స్త్రీ,పురుషులు సమానమనే భావన, మహిళలంటే గౌరవం ● ఉగ్గుపాల నుండే తల్లులు తమ పిల్లలకు నేర్పించాలి ● ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క









**ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :**
మహిళా శక్తి మహోన్నత శక్తని, మహిళా ఆదిపరాశక్తి, తాను అనుకుంటే ఏదైనా సాధించగల సత్తా ఉందని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అధ్యక్షతన అమెరికా ఎన్నారైల సహకారంతో మహిళల అభ్యున్నతి, చట్టాలపై అవగాహన, మహిళల సాధికారత, స్వయం సహాయక రంగాలపై అవగాహన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క హాజరుకాగా అతిథులుగా హైకోర్టు అడ్వకేట్ రచనా రెడ్డి, ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మాలోతు పూర్ణ, సిడబ్ల్యుసి చైర్మన్ వసుధ, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల ఇందిరా దేవిలు హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసిన, కేక్ కట్ చేసిన అనంతరం మహిళలను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ సమాజంలో అందరు సమానమనే విధంగా ప్రతి రంగంలోను మహిళలు రాణించాలని తెలిపారు. మహిళలు సమాజంలో సామాజిక, ఆర్ధిక, మానసిక ఒత్తిడిని అధిగమించి ఆత్మస్తైర్యంతో ముందుకు సాగాలని సీతక్క సూచించారు. స్త్రీలు తమకు పుటి ్టన మగ పిల్లలకు మహిళలంటే గౌరవం ఉగ్గుపాలతో రంగరించి నేరి ్పంచాలని అన్నారు. హైకోర్టు అడ్వకేట్ రచనా రెడ్డి మాట్లాడుతూ సృష్టిలో స్త్రీ లేకపోతే జీవం లేదని, జనన, గమనాలకు మూలం స్త్రీలేనని, మహిళలు కుటుంబ పోషణతో పాటు సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్నారని తెలిపారు. మహిళలు తమకు పుట్టిన పిల్లలను స్త్రీ, పురుష బేధం లేకుండా సమానంగా పెంచాలని అన్నారు. ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి మాట్లాడుతూ మహిళా శక్తి మహోన్నత శక్తి అని, ప్రతి మహిళా ఒక రాణి రుద్రమ దేవిని ఆదర్శంగా తీసుకోవాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని తెలిపారు. చట్టంలో స్త్రీ పురుషులకు సమాన హక్కులు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేలాది మందిని ఒక వేదికపై చేర్చిన తస్లీమా మహ్మద్ మరో మథర్ థెరిస్సా ని ఆమె కొనియాడారు. ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మాలవత్ పూర్ణ మాట్లాడుతూ ఆకాశంలో నిన్నటి మాట ఆకాశమే తమ వశం కావాలన్నది ఆధునిక మహిళ బాట, ఆ దశలో మహిళలు అన్ని సామాజిక రుగ్మతలు అధిరోహించాలని ఆమె అన్నారు. అనంతరం మహిళా కానిస్టేబుళ్లను శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ట్రస్టు సభ్యులు, సుమారు 2 వేల మంది మహిళలు పాల్గొన్నారు. కాగా సర్వర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తస్లీమా మహమ్మద్ దంపతులను మహిళలు శాలువా మెమోంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు సేవలందించగా, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు జ్యోతి యాంకర్ గా వ్యవహరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు ఆకట్టుకున్నాయి.

# మహిళ సాధికారితకే ప్రభుత్వం కృషి

**మహిళలను చట్టాలను వినియోగించు కోవాలి**
**సంక్రాంతి సంధర్బంగా మహిళకు బహుమతుల ప్రధానం**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్**



**ఐనవోలు ప్రభాతవార్త మార్చి 12:**
మహిళ సాధికారితకే తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ అన్నారు. ఆధివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్బంగా ఐనవోలు మల్లిఖార్జున గార్డెన్‌లో మల్లిఖర్జున మండల సమైక్య సహాకారంతో ఎంపిపి మార్నేని మధుమతి అద్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ ఆరూరి ఘట్టుమల్లు ఫౌండేఫన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సంధర్బంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటల్లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం సంతోషిచ దగ్గ విషయమని మహిళలకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని అఇందిస్తుం దని అన్నారు. మహళలు ఇప్పటికే మహిళ సంఘాలతో ఆర్దికంగా ఇంటిని సాకుకుంటూ వస్తున్నారని సమిష్టి కృషితో ఏమైనా సాధించ వచ్చని ఏన్నో సార్లు నిరూపించారని అన్నారు. భారతదేశంలో మహిళలకు సమాన హక్కులు కలిగి ఉన్నాయని, నేడు అన్నిరంగాల్లో దూసుకెల్తున్నారని భువి నుండి దివి వరకు తమ సత్తాను చాటుతు న్నారని కొనియాడారు. దేశంలో తొలి ప్రదానమంత్రి ఇంధిరా దేవి, ఐపిఎస్ గా కిరణ్ బేడి, అంతరిక్ష చోదకులుగా కల్పనా చావ్లా, సమాజ సేవలో మధర్ తెరెసా, క్రీడల్లో పిటి ఉషా, సానియా మీర్జా లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎవరికి నచ్చిన రంగాల్లో వారు విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవిందర్ రావు, జిడ్పి వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, సేర్ప్ పిఎం తక్కల్లపల్లి రవిందర్‌రావు, ఎపిఎం.రాజ్ కుమార్, జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ లలిత యాదవ్, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తా, వారికి అండగా ఉంటా

**-కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి**
**-తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం స్టేషన్ రోడ్లో గల మహేశ్వర గార్డెన్స్‌లో 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి తనెప్పుడు కట్టుబడి ఉన్నాని వ్యాపారస్తులు వారి వారి సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని వాటన్నింటికి తగిన పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ముఖ్యంగా మెయిన్‌రోడ్ జంక్షన్‌లలో ట్రాఫిక్ పార్కింగ్ సమస్య అధికంగా ఉన్నట్టు వ్యాపారస్తులు తెలిపారని వాటికి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం 23వ డివిజన్లో జరిగిన కార్యక్రమాలకు హాజరై 14, 01, 624 విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను 14 మంది లబ్ధిదారులకు స్వయంగా ఎమ్మెల్యే నరేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం పేద ఆడబిడ్డలకు వరంగా మారిందని ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ గొప్పగా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఈ రాష్ట్రములో ఒక్కటి కూడా ఉండబోదని ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోషం కొరకే మేము అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ నాయకత్వంఒల నియోజకవర్గాన్ని గొప్పగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బాలిన సురేష్, ట్రాఫిక్ సిఐ జి.బాబులాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, టి.రమేష్‌బాబు, దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా ఆరోపణలపై ఘాటుగా స్పందించిన తూర్పు ఎమ్మెల్యే

**- నిరాదరణ ఆరోపణలు కాదు దమ్ముంటే నిరూపించండి**
**- నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలకు స్వస్తి**
**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల కొన్ని ప్రచార మాధ్యమాలలో తనపై వస్తున్న కబ్జాల కథనాలకు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తనపైన వస్తున్న నిరాదరణ ఆరోపణపై ఓ సమావేశంలో ఘాటుగా స్పందించారు. రాజకీయంగా లబ్ధిపొందడానికే తనపై కావాలనే కొందరు నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారని తనకు నియోజకవర్గంలో తాను ప్రస్తుతానికి నివాసముంటున్న ఇల్లుతో పాటు ఏఎస్ఎం కళాశాల దగ్గర ఉన్న నివాసం తప్ప సెంటు జాగ కూడా ఈ నియోజకవర్గం లేదని తాను నిరుపేద కుటుంబం నుంఇ ఎదిగిన వ్యక్తినని తన వ్యక్తిగతంగా వ్యాపారాలు చేసుకొని సంపాదించుకోవడం తప్ప అక్రమంగా కబ్జాలు చేసి ఒక్క రూపాయి కూడా సంపాదించలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాను నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని రాజకీయంగా ఎటు ఎదురులేక కొందరు నాయకులకు కొమ్ముకాసే కొన్ని ఆనైన్ దినపత్రికలో తనపై నిరాదరణ ఆరోపణలతో ప్రచురిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారందరిపై తప్పకుండా నగర పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకొని పోయి కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు. తనపై అసత్య ప్రచారాలు, అసత్య ఆరోపణలు చేసే వారు ఎవ్వరైనా దమ్ముంటే నిరూపించాలని వారు నిరూపిస్తే రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటానని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఇప్పటికైనా నిరాధారమైన ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలని హితువు పలికారు.